మొదటిపేజీ తరువాయి

దీనది కాని యిదంతయు చాలవరకు ఆంధ్రదేశమునుండి కేటుప్రాంతముల వినియోగమైనది ఇదంతయు ఆంధ్రదేశపుపరిశ్రమలలో వినియోగపరచు నెడల ఆంధ్రులకు ఎంతయో ఆర్థికలాభము కల్పించెడిది

అనంతపురంజిల్లాలో వాగార్జుపల్లి తాడ్పత్రితాలూకాలో ముచ్చుకోట యీమట్టుపట్లను ప్రధానముగాదొరకును ఒక్కముచ్చుకోటలోనే సుమారు ౭౬ వేల టన్నులు దొరకగలదని మదింపువేయబడెను. పులివెందులతాలూకాలో క్రొత్తపల్లివద్ద బాలాస్టుగానున్న కొండలో నరముగాపోవుచున్నది. యీబెరైటీస్, సున్నపుకొండలలోను లభించును కర్నూల్ జిల్లాలో రెంటచింతలకు పశ్చిమముగా, డోన్ తాలూకాలో పెక్కుగ్రామములందును కంబంతాలూకాలో జల్పల్లిచేయవలోను యిది దొరకును.

ఇనుము మొదలగు పదార్థములతో గలిసిన అల్యూమినియంమట్టియే బోరైటుఅగుచున్నది విశాఖపట్టణము, గోదావరి, కృష్ణా జిల్లాలలో లాటరైటుకొండలలో కావలసినంత దొరకగలదని తెలుపబడుచున్నది. దీని యుపయోగములు అనేకములు, దీనివిక్రయము వృద్ధిలోనున్నది. రిఫ్రాక్టరీలలోను, ఎబ్రేజీవీజీలలోను సిమెంటులో ఇది విశేషముగా వినియోగమగును హిందూదేశపు బోరైటిన్ అనిన లోకప్రసిద్ధి గాంచినది. విదేశపు మార్కెట్టులలో దీనిని మిక్కిలివిలువగాజూతురు. ఇందు అనేకరకములుగలవు ఒకరకము క్రియోలైట్ దీనినుండియే అల్యూమినియం తయారగును.

ఇట్టి గొప్పఖనిజమును కలిగియున్నప్పటికిని ఆంధ్రదేశపు విదేశపు అల్యూమినియమును రప్పించుకొని పనిచేయుట విషాదకరము అన్ని అవకాశములను సమీపమునఉండియు, విదేశపు బాక్లయీటిస్‌పదార్థముల గొనుట విచారకరము ఇట్టిపరిశ్రమలను ఆంధ్రదేశముగైకొని ప్రజలయార్థికమును అభివృద్ధి చేయగోరుచున్నాను.

అభ్రకపు రేకు-మైకా

మైకాఅనునది ఇంగ్లీషుపేరు తెలుగులోదీనిని కాకిబంగారమందురు. దీనివలన వైద్యులు అభ్రకమును తయారుచేయుదురు ఆయుర్వేద ఔషధములలో అధికమైన వినియోగముగలదు. ఈమైకాఅనునది రెండుతెరగులు—మస్కోవైట్; ఫ్లోగోపైట్ మస్కోవైట్ ముఖ్యముగా నెల్లూరుజిల్లాలలోను, ఫ్లోగోపైట్ ముఖ్యముగా విశాఖపట్టణము జిల్లాలోను లభించును. విజయనగర సంస్థానప్రదేశములో ఫ్లోగోపైట్ మైకాదొరకుటకు ఎక్కువ అవకాశములు కన్పించుచున్నవిగాన, జాగ్రత్తయైన పరిశోధనచేయుచో పరిశ్రమకు తగినఉత్పత్తులుండగలవు. ఇది సాధారణముగా దొరకుటకష్టము ఎలెక్ట్రికల్ పరిశ్రమలో దీనికివిశేషావశ్యకతకలదు.

బిహారుమైకాతరువాత నెల్లూరుజిల్లాలోనే అత్యధికముగా మస్కోవైట్ మైకా త్రవ్వబడుచున్నది ౧౯౩౨-౩౩ సం॥లలో రూ ౨౩,౭౧,౪౧౨ విలువగల ౭౪,౦౭౪ హం॥డ్రెడు వెయిట్లు త్రవ్వబడినది. దాదాపుగా యీమైకాఅంతయు విదేశములకగుమతి కాబడుచున్నది. ఇది నిజముగా దేశానికిగొప్ప జాతీయనష్టము.

విచారకరమైన దేశానికి మొక్కదానిలో గన్పించుచున్నది. మైకా, వస్తువులువిదేశములనుండి దిగుమతిచేసికొందుము, విదేశస్థులుభారతస్త్రీల హస్తలాఘవ పటిమనువిశేషముగ గుర్తించి హైందవస్త్రీలచేత మైకాను ఒలిపింతురు. ఒల్చినమైకా విగేళములకుపోయి, మైకాపరకరణములు తయారగును. అవరకులు మనముదిగుమతిచేసికొని వాడుకొందుము చక్కనిపనితనము నేర్పరితనమునుండి, మైకాఉత్పత్తియుండి, నిద్రపోవుటకన్న విచారకరమైనది మరియొకటిలేదు.

మైకాఉపయోగములు అసంఖ్యాకములు ఎన్నిగృహపరిశ్రమలకైనను నోటుగలదు. దీపములకు చిమ్నీలుగా అనేకరకములు వేనవేలుగాదిగుమతిఅగుచున్నవి. స్వల్పసంస్థను ఏర్పాటుచేసికొని స్వల్పపెట్టుబడితో యీపరిశ్రమను ఆంధ్రులుచేయగలరు

మిక్కిలి విశేషముగా ఎలెక్ట్రికల్ పనులకు మైకావినియోగమగును మెత్తనిగుణముగలది యగుటవలనను అత్యధికోష్ణమునకు వెంటనే బీటలీయనిదగుటవలనను పల్చనిరేకులుగా ఒలవబడదగినదగుటవలనను ఎలెక్ట్రికల్ పనిముట్లకు డైనమోలకు ట్రన్స్‌ఫార్మర్లకు కండెన్సర్లకు ఎన్నిటికో ఉపయోగమగుచున్నది

నెల్లూరుజిల్లాలో పెద్దపెట్టలమీద నరుకుచున్నపుడు నిరర్థకమైన త్రోసివేయబడిన మైకారేకులెన్నియో కాల్ప్రక్రిందనుండును ఇవిపనికిరానివికావు వీటితోనే మైకాగొట్టములు చేయవచ్చును. ఇవి ఎలెక్ట్రికల్ ఇన్సులేటర్లుఅగును ఎలెక్ట్రిక్ పరిశ్రమలో యీమైకాట్యూబులు అధికముగావాడబడును పనికిరాదని త్రోయబడిన యిట్టిమైకావల్ల విలువనుఎంతయో యితరచోట్లతీయబడుచుండగా, కావలసినంత ముడిపదార్థము దగ్గరయుండి ఊరకచేతులు ముడుచుకొనుట కర్తవ్యమా? ఇందులకు పెద్దయంత్రసామగ్రి అక్కరలేదు. సహకారసంస్థద్వారా యీగృహపరిశ్రమను అభివృద్ధిచేసికొనగలరు. ఫ్యాక్టరీసరకులు పెట్టనక్కరలేకుండా అధికసంఖ్యాకులకు పనికల్పింపవచ్చును. ద్వారాగ మైక్రోస్కోపులోనవాను పరిశోధి మైకాపరుపు అగత్యము ఇటువంటి చిన్నచిన్నవెన్నియో గృహపరిశ్రమలద్వారా చేసికొని, స్వల్పపెట్టుబడితో అధికవ్యాపారమును అధికధనమును సంపాదింపవచ్చును

అందమునకు, సొగసునకు, వేడుకలకు మైకాను ఎన్నివిధములుగానైన నుపయోగింపవచ్చును మనపూర్వీకులు దీనియొక్క విలువను ఎన్నివిధములనైనను గ్రహించినట్లు రెండువేలయేండ్లక్రిందటనే ప్లినీ మహాశయుడు వ్రాయుటంబట్టి స్పష్టమగుచున్నది.

పనికిరానిమైకాతో బాయిలర్లు, ఆవిరిగొట్టములకు, మొదలగువానికి ఉష్ణవ్యాప్తి లేకుండ పొక్కులవంటివానిగా తయారుచేయవచ్చును ఇంటికప్పుద్వారా ఉష్ణోగ్రత ఎక్కువగానున్నయెడల మైకానుకప్పుగా వేయవచ్చును. లేకదడిగా అడ్డముకట్టవచ్చును అధికమైన ఒత్తిడితోపనిచేయు బేరింగులు నున్నితముగా పనిచేయుటకు గ్రాఫైటులో మైకాను చేర్చి వాడుదురు. సబ్బును తయారుచేయుటకు బాస్ గా మైకా ఉపయోగపడును. అన్ని యిటుకలుపనికిరాని మైకాతోనే చేయబడును. ఇవిఎక్కువ ఉపయోగకరముగా నున్నట్లు ధ్రువపరుపబడును.

ఇప్పుడు మైకాపరిశ్రమ చాలమందికి పనినిచ్చుచున్నను, యింతకన్న ఎక్కువరేట్లుగా, పరిశ్రమలను మనమే చేయుచో, బహుజనములకు పనినిగల్పింపవచ్చును-

పెద్దస్కేలులలోను గృహపరిశ్రమగాను మైకాపరిశ్రమను ఆంధ్రదేశములో అభివృద్ధిచేయవచ్చును- ఇప్పటికి తెలిసినంతవరకు దక్షిణహిందూదేశములో యీవిషయమునందు ఆంధ్రదేశమునకుగల అనుకూలము మరెచ్చటను లేదు- ప్రపంచములో ఉత్పత్తియగుమొత్తము మైకాలో నాలుగోవంతు హిందూదేశముయిచ్చును-

ఒకటవరకమైన మైకా విస్తారమొత్తముగా ఉత్పత్తిచేయుచు, శిల్పకును స్వాధీనమునందుంచుకొనుచు, ప్రపంచములో హిందూదేశము నాయకత్వమును వహించుటకుబదులు, దేశమునకుగావలసిన సరకులన్నిటిని, దిగుమతి చేసికొనుటకన్న దురంతము మఱి గానరాదు-

మా చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను,

నో. — చందానం తమకుపంపు పత్రికపైన వుండును.

రైతు సమస్య

గైరముజ్రా వివరము

(గంగుల కాయిరెడ్డిగారు)

గైర (లేదు) ముజ్రా(సమ్మతి) గైరముజ్రా అను పద సమునకు అసమ్మతమని దిగువకారణములబట్టి వ్యక్తమగుచున్నది ఎట్లనగా కొన్ని ప్రాంతములకొందరు పట్వారీలు జమాబంది సమయములందు పైసలపట్టీలో ఫలానానంబరుమాఫీలేదు, గైరముజ్రాఅయినది అదిచెప్పుకొందురు అనగా మాఫీకావలసినపహాసల్ (పన్ను) నామంజూరీ (అసమ్మతి) అయినదనిభావము తెలంగాణాలో అనేకులు మినహాయింపునకు లేకవసూల్ పెట్టుకొనుటకు "ముజ్రా" అని వాడుచుందురు. కాని ముజ్రాఅను పదమునకు ఉర్దూనిఘంటువులందు అర్థముకనుపించుటలేదు, మరియు ఖానూనులందుకూడా ఈపదమునకు వ్యాఖ్యానము వ్రాయలేదు. కావున గైరముజ్రాఅను సమాసమునకు నిర్వచనము అస్పష్టము. ఇకజమాబంద్ గైరముజ్రాఅమల్‌కూడా మొదలుగ్రహించుట దుస్సాధ్యము.

ఒకతరీనంబరు సేద్యమైనఖుష్కీ-ధారాకో లేకసుల్సు (⅓ భాగము) ధారాసగమోసొంతమో కారణములబట్టి సర్కారువారు రైతునుండివసూలుచేయుదురు ఒకనంబరుకారణముగనో లేక అధికారులకు దోచిన యకారణముననో సేద్యముగాదు. ఆట్టినేలపన్నుమాఫీయగుటయో లేక అధికారులు అంగీకరించనిచో దండుగపడుటయో తటస్థించును

ఖుష్కీ-ధారాఅనగా చెరువుకుంటలనీరు పారవలెనని ఒందోబస్తునుండి యేర్పాటుఉండి ఒకయేడు చెరువుకుంటలలోపలికి బొగ నీకరాక రైతుయొక్కపట్టాభూమిలోఉన్న మొఖ్రరు (నిర్ణయము) బావినీరునుండితరీ ధాన్యమే కాని లేక ఖుష్కీపైరేగాని సేద్యమైనయెడల ఖుష్కీ-ధారావసూలై తక్కినతరీధారా మాఫీయగును.

తలపుమాల్ (సుల్సుధారా)

తరీధాన్యము సేద్యమై మొఖ్రరు చెరువుకుంటలనీరుపారి వరిపైరు పరిపక్వముగాక పొట్టలలోయుండి పుష్కలముధాన్యము ఫలించెనేలనుండి ఆయిమితూముల (⅓ భాగము) లోపల ఫలించినాదని అధికారులకు సంపూర్ణవిశ్వాసమున్నయెడల ఆనంబరు మొత్తము ధారాలో మూడవభాగము (సుల్సు) రైతునుండివసూలుచేసి తక్కినతరీధారా బందుపాస్లిమాపయిత్తురు.

నిస్ఫధార

చెరువుకుంటలక్రింది నిర్ణయము నేలలకువానలు సరిగాపడక కొన్నాళ్లమొఖ్రరు బావుల నీరుపారి కొన్నాళ్లుచెరువుకుంటలనీరు పారిపైరుపక్వమైనవరకు మొత్తముదినములలో ఒకదినమునుండి రెండునెలలలోపల చెరువునీరుపారిన సగము [నిస్ఫుతరీ] ధారా వసూలయ్యి తక్కినసగము మాఫీయగును.

శిలావర్షు పడావ

వానకాలమునకు కార్తెఅంతమందుకూడా చెరువుకుంటలునిండి తరీసేద్యముకానియెడల అకను (మోసంవత్సు) పైకివచ్చి తరీసేద్యము కాలేదనియు, ఇకకొందరురైతులు తమ బాపునుండి చెరువుకుంటలవెనుకవారివారిఅనుభవముంట్టి అక్కడిక్కడకొన్నివంబర్లు సేద్యముచేసినయెడల సక్రమము (సిల్సిలా) కాస్తుకాలేదనియు చెరువునకదూరమున్న నంబర్లుసేద్యమై కట్టవెనుక నేలపడావఉన్నదనియో లేక చుట్టుప్రక్కలసేద్యమై మధ్యమధ్యనంబర్లు విడిచినారనియో యిట్టివంట్లపై పెరుపెట్టిపల్లము నేల పడావఉంచినారనియో ఏదేనొకారణము అతోబారదు బారదుషరిహాలు వ్రాసి తుట్టతుదకునిష్కారణముగా [శిలావర్షు] రైతుతరీకాష్టు సేయలేదని అధికారులు అపరాధముమోపుదురు. కాని జమాబందీలో ఒకప్పుడు ఏకొర్రవాయిలేకనే మాఫీదొరకును.

గైర్ ముజ్రా

పైసూచించిన ఖుష్కీ-ధారా నిస్ఫుధారా పట్వారి కిస్తుబందిలో సమయముపై నిర్ణయించి కిసులో వమాలుజేయుము- తక్కినధారా జమాబందీనాజం అనుగ్రహాధీనము-రెండుపాళ్లదో సుల్సు లేకమొత్తముధారా జమాబందీ కానిది మాఫీయగునదికానిది యెవరికి తెలియనే తెలియదు-కావునఅబద్బను "సాలాఖరు"వరకు ఎవరడుగరు-రైతుయొక్క దురదృష్టమువలన జమాబందీనాజం నిరాకరించినదానికి కొర్రవాయి మురాఫసేయవలెనేగాని రెండవ మార్గము లేదు-

అయితే గైరముజ్రా "జమాబందీపెట్టుటకు ముందు రైతులకాసంగతితెల్పి పరిహారముచేసికొను కట్టుబాట్లుచేయుట"కు [౫] ఆంధ్రమహాసభవారు అభిప్రాయమిచ్చినారు జమాబందీ కానిది ఏయోగదృష్టిచేత గైరముజ్రా కనుగొనవలెనో వాకుస్ఫురించుటలేదు ఖానూనులో "ముజమ, (నష్టము) షరహాలక్రింద రైతులకంతకములు తీసుకొనవలెనని యుండుటచే "గోడమీదిపిల్లివలె అధికారులు "ముజబుజబు" (సందేహాస్పదము) షరాలు వ్రాసి ప్రభుత్వమునకేమి, ప్రజలకేమి అపారవారినష్టములుకల్పించుచున్నారు నిష్పక్షపాతబుద్ధిగల దయామయులైన అధికారులుకొందరు లేరనిగాదు, వారికిక్రిందియుద్యోగులకుటిలము మరియు రైతుల ఇబ్బందులు బోపవగలవు గాన అర్జీలపై అర్జీలమీదికన్నేరీలకిచ్చిన కొలది క్రిందికచ్చేరీలకు త్రోయుచుందురు మురాఫాలపైమురాఫాలు జేసిన క్రిందియధికారులఅభిప్రాయము బలముగానుండుటచే విసిగివేసారవలసినదేగాని లాభములేదు కావున "ముజ్రా,ముజరా, ముజబుజబు" మొదలైనవాని మూలచ్ఛేదప్రయత్నము మహామహాప్రభువులు సేయవలసినదేగాని, ఇంకప్రాలుమాలిన ప్రాచీనవృద్ధ వృక్షమునకు మరమ్మతుసేయించి కాలక్షేపముల బెంచుట సమంజసముగాదు అనగా "అద్దగోలు జమాబందీ" సంస్కారము త్వరగానేయవలెను సంస్కర్తలు యెల్లరు సాదరముతో తమతమ యభిప్రాయముల ప్రకటింతురని విశ్వసించుచున్నాను.

బహిరంగ విజ్ఞప్తులు

యాదగిరిగుట్ట తిరునాళ్ళ

ముందుకు కొన్ని సూచనలు

౧౧౨ జనవరి ౧౯౩౭వ సంవత్సరపు పత్రికలో ప్రచురించినట్లు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవము యీ సంవత్సరము వైభవముగా జరిగినది- బసలు, మరియు తగినమర్యాదలు ధనవంతులకు, గొప్పవుద్యోగస్థులకు, మరియు కమిటీవారిపరిచితులకును శ్రద్ధతో జరుపబడిన ట్లు నావిశ్వాసము ఎందులకనగా నేనునాయొక్కమిత్రులతో స్వామివారికల్యాణమును చూచు కుతూహలముతో ఆరోజు [అనగా ౩౦-౧-౧౯౩౭] పగలు సుమారు ౧గంటకు గుట్టపైకివెళ్ళితిని- వెళ్ళినదిమొదలు ౪గంటలవరకు అచ్చటనున్న కమిటీవారిని యెంతవేడుకొన్నను అథమపక్షమున నొకచిన్న గదియైనను యివ్వకైరి- గానిమాతరువాత వచ్చినవారిలో కొంతమందికిచ్చిరి- అప్పుడు ఒకమహానుభావుడు మాపైజాలినొంది తనవారువిడిగాది యున్న ఒకయెదుటి చిన్నఅరుగునదయచేయగా అనాడురాత్రి అచ్చటతలలుదాచుకొని మరునాడు ఉదయమున తిరిగివచ్చితిమి-

శ్రీవారి ఉత్సవమునిమిత్తము చేయబడినయేర్పాటులు కొనియాడదగినవేగాని దేవాలయముపైనయున్న జాబాకు ఒకవైపు గట్టుకట్టియే దు- పిల్లలుగాని పెద్దలుగాని పైకివెళ్ళినప్పుడు పరధ్యానముగానున్నయెడల కొంజారి పడగలరు- అట్లు పడినపక్షమున ప్రాణాపాయము సంభవించగలదు-కాబట్టి కమిటీవారుదీనిని చక్కగాపరిశీలించి సదరుగట్టును కడు శీఘ్రముగా కట్టించగలరని నాప్రార్థన-

ఉత్సవాలసమయములలో అన్ని యేర్పాటులతోపాటు వైద్యశాలయొక్క యేర్పాటుగూడా చక్కగాఆలోచించి శ్రీ సర్కారువారిని వేడుకొని ఒకచిన్న వైద్యశాలనుగూడా యేర్పాటుచేయగలరని నాప్రార్థన-

ఇట్లు
ఒక భగవద్భక్తుడు-

ఉస్మానియాగ్రంథాలయములో తెలుగుపత్రిక లత్యావసరము

నిజామాబాదు ఆంధ్రజిల్లాలలో నొకటి, ఇక్కడ ఆంధ్రభాషమాటలాడువారిసంఖ్య అత్యధికము-ఇచ్చటి మహమ్మదీయులు సైతము తమ వర్తకమునకు వంయుపుస్తక వ్యవహారమంతయు తెలుగుభాషలోనే జరుపుచున్నారు-వారు సంతకములు సైతము తెలుగులోనే చేసెదరు-కొలువేటికట్టపై తెలుగుపేరు ప్రకటించుచున్నారు-ఇటీవలనే, శ్రీ శివోమకొండసంస్థానాధీశుని యొక్కయు, కదితర ఆంధ్రేతరప్రముఖులయొక్కయు విరాళములచే ఉస్మానియాగ్రంథాలయము స్థాపింపబడి, ప్రభుత్వమువారిచే నడుపబడుచున్నది- ఈ గ్రంథాలయమునకు, యింగ్లీషు, ఉర్దు, మహారాష్ట్ర, గుజరాతిపత్రికలు అనేకములుగా తెప్పించబడుచున్నవి. తెలుగుపత్రికాస్థానమునకు గోలకొండపత్రికయే ఉండి తెలుగువారికిఒకచేస్థానముగలదనుట అతిశయోక్తిగాదు-ఇదిగాకను తెలుగువారికి వారమునకు రెండుమారులేవచ్చుటకు అవకాశము గలుగుచున్నది- గ్రంథాలయసమీపముననే నొకఆంధ్ర బ్రాహ్మణహోటలువారు, ఆంధ్రదినపత్రికనుచెప్పించుచు ఆంధ్రులకెంతయో సేవజేయుచున్నారు ఈగ్రంథాలయమునందు పలువిధములగు ఆంధ్రపత్రికలు తెప్పించి ఆంధ్రుల కొరతనుతీర్చుటకు గ్రంథాలయాధికారులను వేడుచున్నాను-ఈవిషయములో ఆంధ్రమహాసభవారుశ్రద్ధగైకొనిన ఇచ్చటిఆంధ్రులకు యెంతయో భాషాభివృద్ధి గలుగునని మనవిచేయుచున్నాను-

—ఒకఆంధ్రాభిమాని—

తెలంగాణా వార్తలు

మహిళా సమాజ స్థాపన

[ఒక విలేఖరి]

బొమ్మేపల్లి, ౨౬ ఇస్ఫందారు —

మహబూబునగర్ జిల్లా కల్వకుర్తి తాలూకాలోని బొమ్మేపల్లి మక్తా గ్రామమున శ్రీమతి కే సుశీలాదేవిగారి భవనమున పుష్య శుద్ధ పౌర్ణమి తే ౨౮ ఇస్ఫందారు మంగళవారము ౪ ౨ లకు శ్రీమతి కే. సుశీలాదేవిగారి అధ్యక్షత క్రింద సమావేశము జరిగెను. ౧౦౦ మంది స్త్రీలు సభకు వచ్చియుండిరి దేవిగారు ఉపన్యసించుచు, మన దేశమునకు హీనదశ సంప్రాప్తమగుటకు విద్యావిహీనము మద్యపానము, భిక్షుకులు కారణమనిరి. పల్లెటూళ్లలో, విద్యయందు నభిరుచియే లేదని యు, పురుషులు కొమారుల విద్యకై ఎంతవ్యయ ప్రయాసలకోర్చెదరో, కూతురులకై మాత్రయు ధన్యురాలు కావలయుననిరి. మనము ధరించు అస్థిరమైన సువర్ణ రజిత భూషణములు నిక్కము గా భూషణములు కావు గదా విద్యయే సదా జ్ఞాన సుఖమయమభవము లాసగు భూషణమనిరి అపుడే మన దేశము ఉన్నత దశకు వచ్చునని చెప్పుచు, మద్యపానమువలన గలుగు నష్టములు వివరముగా తెలిపి వారిని గురించి పద్యములు చదివిర మ్యముగ పాటపాడిరి మానవ బిక్షకుల విషయము తెలుపుచు, వీరివలన జనులకు పెక్కు రోగవిధములుగా నష్టములు సంభవించినవనియు, నష్టములవివరము లెక్క ప్రకారముగా తెలిపి, సోమరి బిక్షకులకునిచ్చు ధాన్యము ప్రోగుచేసి బాలికల పాఠశాలలకు వినియోగించుట శ్రేష్ఠమని యుద్బోధించిరి.

పిమ్మట, కావ్యవర్తినియగు శ్రీమతి వెంకట నరోజినీదేవిగారు స్త్రీ విద్యను గురించియు, స్త్రీల కు విద్యరానిచో, నెన్ని రోగకష్టములు సంభవించుననియు వివరించుచు విద్యరానియెడల నారోగ్యము కాపాడుకొను టెటుల, వానిగురించి వ్రాసిన వైద్యగ్రంథముల చదువుటెట్లు వివరించి, బాలికలు సతులవలననే బోధింపబడు కతన విద్యానుభవము లెందుగా సంపాదించవలయుననిరి "తల్లితిరుపల్లి" యను వాక్యార్థము, కదా తల్లి తెలివిగలదైన నే గదా బిడ్డలు విద్యావంతులగుటనియు, గ్రామస్థులు చందామూలముగా బాలికల పాఠశాల నియమింపబడవలయుననియు ఆటులకానిచో, బిడ్డల కన్నందుకు ఋణాత్రితులు కాలాలరనియు, నిదియేగాక బీద అనాథ బాలికలకెందరికో విద్యాదానము చేసినవారగుదురనియు, దేశసేవ చేసి భారతమాత ఋణాత్రితులు కాగలరనియు రమ్యముగా చెప్పిరి.

తరువాత నొక కిశోబాలుడు మద్యపానమును గురించియు, జంతుబలి గురించియు కొంత సేపుపన్యసించెను ఆపైన మంగళహారతులతో సభముగిసెను.

మఖ్తాదారుగారి దయ

కిరిసిల్లా తాలూకాలో మౌ॥ మఖ్తాగొల్లపల్లి యెల్లారెడ్డిపల్లె రా శ్రీమాన్ మహారాజా రాజాభగవాన్ దాసుగారి అదీనములోనున్న వాటిలో యీ సంవత్సరము పసలు అటికి ప్రభువుగారి ఫర్మాను అనుసారము రూపాయి౧కి ౨ అణాలు చొప్పున మాఫీనొసంగుటకు గోలకొండపత్రిక నంబరు [౯౫] తేది ౧౬-౪-౧౩౪౬ ఫసలీ ద్వారా మఖ్తాదారుగారికి రైతులు విన్నవించుకొనిరి. ఆ దేశప్రకారము ప్రభువుగారు మాఫీలనొసంగుటయే కాక అతివృష్టిలచేత పోయిన నెంబర్లకై విజ్ఞప్తులంపుకొనగా, వాటిని పరిశీలించి వాటికిగూడ అజ్ఞాపత్రము గ్రామాధికారుల ద్వారా ఈపై మాఫీలనొసంగిన మఖ్తాదారుగారికి మేమెంతయో కృతజ్ఞులము

ఇట్లు

యమ్. వెంకటకేశవరావు

నిజాంరాష్ట్ర ఆంధ్రబాలసరస్వతీనిలయ అధోగతి

[స్వకీయ విలేఖరి]

నిర్మల ౨౬-౧-౩౭ —

నిర్మల గ్రంథాలయమును గూర్చి ఆనేకులు అనేకసార్లు గోలకొండపత్రికలో ముఖ్యమైన మతి తెలిపినెల్లడించిరి యిచ్చటి వర్తకుల సహాయముతో క, కేవలము ఆంధ్రప్రభుత్వోద్యోగుల అభిమానముచే సాంవత్సరముల నుండి సర్వాయుర్దాయము వలె నడుచుచు, యిటువలెనే మాతబడెను. యిచ్చటనుమారు ఆంధ్రులవర్తకశాలలు, నూరువరకుగలవు దుకాణమునకు ప్రమాసమునకు ఒక అణా యిచ్చినను, యెట్లో నడపగలుగుదురు. ఆంధ్రోద్యమము, గ్రంథాలయోద్యమము, ప్రతి జిల్లాలలో ప్రతి తాలూకాలో యభివృద్ధియగుచుండ, నిర్మలవర్తకులు, ఈ యుద్యమమునకు సహాయమొనర్చక, ఆఫ్ఘిఫేశించుటకు యిచ్చటి అభిమానులు చాలా చింతలు చున్నారు "గ్రంథాలయము లేసరస్వతీదేవాలయములు" నిపతాపలెడిగాకుచాటుచుండ, యిచ్చటి సాహిత్యమునందున్న నిజాంబాదు జిల్లావారు, ఆరవ ఆంధ్రమహాసభను ఆహ్వానించుచుండ, సప్తమ ఆంధ్రమహాసభ ఆహ్వాన భారమును ఆదిలాబాదు జిల్లా ఆంధ్రుల పైయుండ, యీ జిల్లాలో చేరిన, నిర్మలవర్తకులు వెనుకపడుటకు చింతించుచు ఆదిలాబాదు జిల్లాలో జిల్లా సంఘము లేకుండుటయు, స్థాయిసంఘము వారి ప్రచారమైనను లేకపోవుటయు, యిచ్చటి ఆంధ్రులు స్వంతకీర్తి పొల్పకుట కారణముని వగచెదము

||| ఆర్ లిన్ |||

షర్టింగుబగురించి మేలైనవస్త్రము

అన్ని పెద్దదుకాణములలో దొరుకును

ప్రధానపత్రికలు.- మొహియుద్దీన్ బిల్డింగు, ఆబిద్ రోడ్.

ఖమ్మం తాలూకాలో ఇస్లాము ప్రచారము

హిందువులను తురకలు చేయుట

డీ. ఏ. రహిమాన్ అనుమత ప్రచారకుని కార్యదీక్ష

౧౦౦౦ మంది ఛేడులలో తీవ్ర సంచలనము

(ఖమ్మం విలేఖరి)

ఖమ్మము తాలూకాలో సదర్ మజ్లిస్ తబ్లీగ్ ఇస్లాం ఒకటిస్థాపించబడినది. దానికి ప్రధాన మతపరివర్తన ప్రచారకులు డీ.ఏ. రహిమాన్ అనువారు-వీరు ప్రతివారము హైద్రాబాదులోని సదరుమజ్లిసుకు రిపోర్టులు పంపుచుందురు. ఇటీవల వీరంపిన రిపోర్టులో ముఖ్యవిషయము ఈ క్రింద నిచ్చుచున్నాను-ఇంతవరకు వీరు ౭౪మందిని [ధేడ్లను] హరిజనులను తురకలుగా చేసినారు.

రెండు వారముల క్రిందటి వృత్తాంతమిట్లున్నది

మొదటి పేరు	వయస్సు	తురక పేరు	గ్రామం
గోపయ్య	౨౨	షేకు అహమదు	యర్రగుట్ట
ముత్తయ్య	౩౫	అబ్దుల్ కరీం	,,
రామక్క	౪౦	రహీంబీ	,,
యల్లమ్మ	౨౦	ఫాతిమాబీ	,,
మల్లమ్మ	౧౩ ఏండ్ల బాలిక,	మర్యంబీ	,,
కొటమ్మ	౫౦	కరీంబీ	,,

ఈ వారం రిపోర్టులలో గమనింపదగిన విషయము లేవనగా ఎర్రగుట్టను గ్రామములో హోరాహోరిగా పనిజరుగుచున్నదనియు, అదువారె ఎక్కువ షికారీలో దొరకుచున్నారనియు, అందురెండెడుగని వయస్సు వచ్చిరాని ఒక బాలిక యున్నదనియు గమనించుము మతపరివర్తన చేయునట్టి డి. అబ్దుల్ రహిమాన్ గారు ఇంగ్లీషు నెరిగినవారు ఇంగ్లీషులో కైఫియతు ఇట్లు వ్రాసినట్లు తెలియుచున్నది —"ఇతరమహమ్మదీయేతరులు ఇస్లామును ఆలింగనము చేసికొనుటకు సిద్ధము చేయబడుచున్నారు ఖమ్మము మెట్టు చుట్టు గ్రామములలో ముఖ్యముగా యెర్రగుట్టము గ్గుపల్లలో ౧౦౦౦ మంది ధేడులంతా తమబంధువులు తురకలైనందుకు అల్లకల్లోలములో పడిపోయినారు"

ఖమ్మం సనాతనులారా! వినుచున్నారా! దినదినము జరుగువార్తలు ఇంకొ వింటూనే ఉండండి!! మడిపంచ తీర్మానాలు చేయుమా కూర్చుండు!!

హిందూపాఠశాలలో హరిజనులను చేర్చుట

కొరట్లూరు, జనవరి ౨౧ —

కొరట్లూరు రైల్వేస్టేషను సమీపంలోని హిందూ ఎలిమెంటరీ పాఠశాల మేనేజరు అగు జే ఎస్ రామచంద్రయ్యగారు పాఠశాలావరణలో ౧౭-౧-౩౭ తేది ఆదివారము ఉదయము ౧౦ గంటలకు నిమ్నజాత్యుద్ధరణమును గూర్చి యుపన్యసించిరి చుట్టుపక్కల గ్రామాలలోని ఆదిద్రావిడులందరును విచ్చేసిరి తనపాఠశాలలో హరిజనులనుకూడ చేర్చుకొందునని మేనేజరుగారు సభలో చెప్పిరి హరిజనులకు ఈపాఠశాలలో ఉచితముగా చదువు చెప్పబడునని. మరునాడే వారిపాఠశాలలో ౭ జనవ[illegible] [illegible] చేర్చుకొనబడిరి పరిశోధం[illegible] [illegible]

గోలకొండ కథలసంచిక

చందాదారులకు వెల రు ౧-౦-౦
ఇతరులకు ,, ,, ౨-౦-౦

విన్నారా?

వైస్రాయిలంటే సంస్థానాధిపతుల కెంతభయమో!

బ్రిటిషు గోమండలి రీనాల్డ్సు పత్రిక ప్రకటించిన ఒకభారతదేశ సంబంధమైన చిత్రముపై వైస్రాయిలంటే సంస్థానాధిపతులకు ఎంతభయమో సూచించుచున్నది అభయముచే సంస్థానాధిపతులు వైస్రాయిగారిని ఎప్పటికిని తమకు సుముఖులనుగ నుంచుకొనుటకై ఎంతెంతో కష్టపడుచుందురు ఇపుడు వైస్రాయిగానున్న లిన్లిత్గో ప్రభువుగారిని ఒకనవాబు టీపార్టీకి పిలువగా వారు వెళ్ళి [illegible] [illegible]

[illegible]

"హైద్రాబాదు రాష్ట్రీయములో పంచాయితీ కోర్టుల యావశ్యకత"

యం. సర్వారావుగారు,
బి ఏ., ఎల్ ఎల్ బి.

పూర్వమునుండికూడ హిందూ దేశములో ప్రతిగ్రామములో గ్రామచావిడీలున్నట్లున్నూ మఱియు అటువంటిచావిడీలలో గ్రామస్థుల వివాదలు గ్రామపెద్దలు పంచాయతీదార్లుగానుండి పరిష్కరించుచుండినట్లును మనకు మన దేశచరిత్రలనుండి తెలియుచున్నది కాని బహుశః, ఈయాచారము అమలులోలేని కారణమువలననో, ౧౮౮౯ సంవత్సరములో 'మద్రాసు గ్రామకోర్టుల యాక్టు' (The Madras Village Courts Act I of 1889) ప్రవేశపెట్టవలసిన యగత్యము తటస్థించెను ఈ 'ఆక్టు'ను బట్టియే గ్రామమునసబులను, పంచాయతీదార్లను నియమించుటకు వీలుకల్గినది గ్రామకోర్టులలోగాని పంచాయతీ కోర్టులలోగాని గ్రామస్థులు తమతగాదాలను, ఆచారమును అనుసరించి, తీర్మానములు గావించుకొనవచ్చును వారు, ఈపైచెప్పబడినటువంటి కోర్టులలో, తమంతటతామే, వకీళ్లు లేకండా స్వల్ప ఖర్చులతో తమవివాదములను పరిష్కరించుకొనవచ్చును పంచాయతీకోర్టులస్థాపన ముఖ్యముగా రైతులకు చాలాలాభదాయకముగా నున్నదని చెప్పుటలో యతిశయోక్తి లేదు. సాధ్యమైనంతవఱకు చెన్నపురి ప్రభుత్వమువారు, ఈ విషయమున రైతులకు గొప్పమేలు నొనర్చియున్నారు భారతదేశములోని వ్యవసాయదార్ల ప్రస్తుతస్థితిని విచారించినగాని, దీనివలనకల్గుచున్న లాభములు మనకగుపడవు

హిందూదేశములో నూటికి రమారమి ౭౦ వంతు వ్యవసాయమే మనదేశస్థులకు ముఖ్యవృత్తియైయున్నది పూర్వమునవలెగాక ఈరోజులలో వ్యవసాయదార్లస్థితి యేమాత్రము బాగుగాలేదని గట్టిగా చెప్పవచ్చును కొన్నిప్రాంతములలో ఘోరముగానుండిన యుండవచ్చును గాని, మొత్తముమీదచూచినచో వారిస్థితి కరముగనున్నట్లు తోపదు. భారతదేశపు వ్యవసాయదారుడు పుట్టినదిమొదలుచనిపోవులకు బాకీదారుడుగానే యుండును దీనికి ముఖ్యమైన కారణము లేవనగా, వివాహములు జరిగించునిమిత్తముగాని, లేక యింటిఖర్చులనిమిత్తముగాని, లేదాదావాలు[మొకద్దమాలు]జరిపించుటవలనగాని సర్వసాధారణముగా వ్యవసాయదార్లు ఋణములపాలగుదురు ప్రపంచమంతటను పరిశ్రమలలోదిగువారును, వ్యవసాయదార్లును బాకీదార్లుగాయుండుట సహజమేగాని, వారుఋణములచేయు కారణములు మన రైతులవలె, యితర విరోపాఖండపు రైతులు, వట్టివట్టి ఖర్చులకుగాక, ఋణముల చేసినచో, వారులాభముపొందకమానరు ఏలనన, వారుఋణము చేసిన డబ్బుతో తమభూములను యంత్రసహాయముతో దున్నుటకుగాని, లేక భూమిని మంచియెరువులచేయించి వృద్ధిపరచుటకుగాని, లేక కాల్వలువగైరాలు త్రవ్వించుకొనుటకుగాని వినియోగించుదురు ముఖ్యముగా మనవ్యవసాయదార్లు గమనించవలసినదేమన వారిభూమిపై ఋణములు చెరుపలంచిన ఆసామ్యతో తాముతమభూములనువృద్ధిపరచకొని ఋణములనుతీర్చుకొనినటర్వాత, మిగిలినదానిచేయును వారిస్వంతఖర్చులకు వినియోగించుకొనవచ్చును. మనరాష్ట్రములోకూడ వ్యవసాయదార్లు పైచెప్పబడిన మూడుకారణములవల్లనే ఋణములపాలై, ఋణములను తీర్చుకొనగలిగినస్థితిలోలేక, అనేకకష్టములకులోనై యున్నారు

వ్యవసాయమే ముఖ్యవృత్తిగాగలవారికంటె మన నైజాంరాష్ట్రములోకూడ యెక్కువ సమస్తమైనధాన్యములను రాష్ట్రీయులకొఱకును లభింపజేయువారగుటచే, వారిశ్రేయస్సుకై సర్వప్రయత్నములు సలుపుబాధ్యతమనప్రభుత్వమువారిదైయున్నది. కొన్నిసంవత్సరములుగా వర్షములు ప్రతికూల్యముగానుండుటచేతను, ధాన్యపుధరలు తగ్గిపోవుచుండుటవల్లను, భూమిశిస్తు హెచ్చుగుటవల్లను, నిజాంరాష్ట్రపు రైతులస్థితి యెంతమాత్రము బాగుగాలేదు ప్రభుత్వమువారుప్రకటించిన నివేదికనుబట్టిచూచిన, ౧౯౩౧-౧౯౩౨ సంవత్సరములో ౧౦౦టికి (నూటికి) ౫౦—౬౦ మంది పట్టాదార్లు ఋణస్థులైయున్నారు ఇప్పటికైనను ప్రభుత్వమువారు రైతులనుకష్టములనుండి తొలగించుటకు, హెచ్చువడ్డీశాసనము నేర్పరచుటయేగాక, సహకారపరపతిసంఘములనుగూడా, నెలకొల్పినారు బీదరైతులకు పరపతిసంఘములలో స్వల్పవడ్డీపై అప్పులులభించులాభముయున్నను, యేకారణమువల్లనో, వారికి ఈసంఘములు అనుకూలముగాలేవు ఈవిషయమున మన ప్రభుత్వమువారు ప్రస్తుతపరిస్థితులలో తమబాధ్యతనుపరిపూర్ణముగానెరవేర్చుకొనగలందులకు, వారుత్వరలోఋణపరిష్కారసంఘములు, ఇతర రాష్ట్రములలో స్థాపించినట్లు, భూమి తనఖాబ్యాంకులను ప్రభుత్వమువారుస్థాపించి, వాటిద్వారా ప్రతిరైతుకూడ గొప్ప, బీదయనుభేదములేక లాభము పొందుటకు తగుకట్టుదిట్టములను చేయవలెను

నిజాంరాష్ట్రపు రైతులకు రెండు రకముల ఋణములుకలవు వారు తమభూముల తనఖా (గిర్వీ)పై అప్పుపుచ్చుకొనవచ్చును, లేదా ఒట్టిపత్రములమీదగాని, లేక వెండిబంగారునగలపై ఋణములుతీసుకొనవచ్చును భూమితనఖాల(గిర్వీ)వలన, అప్పులపాలైనవారిని బాగుపరచునిమిత్తమై ప్రభుత్వమువారు యిప్పటికి స్థాపించిన సహకారపరపతిసంఘములకు తోడు, ఇతరయేర్పాట్లుగూడా కొలదికాలములో చేయుచున్నట్లు తెలియుచున్నది రైతులు చిల్లర బాకీలనుగూడాతీర్చుకొనలేక అనేకఇడుములపాలగుచున్నారు. దీనిగుఱించికూడ ప్రభుత్వమువారు సహాయముచేయదగును సాహుకార్లు చిల్లరబాకీలకు హెచ్చువడ్డీ పుచ్చుకొనడమేగాక, వారిసరతులప్రకారము డబ్బు చెల్లించకపోయినపక్షమున, రైతులపై సివిల్ (దివాని) కోర్టులలో స్వల్పబాకీలకుగూడా (అనగా ౪౦-౫౦ రూపాయలబాకీలకుగూడా) దావాలుచేసి భరింపలేని భారమును వారిపై వేయుదురు బాకీదార్లు బాకీడబ్బుకతోడు కోర్టుఖర్చులు, వకీళ్ల ఫీజులుగూడను యివ్వవలసియుండును. ఇటువంటి బాధలపాలగుటవల్లను, అనేకమందిపేదరైతులకు తమభూములను అమ్మకొనుపోవుస్థితి కలగడమేగాక, వారుస్వంతగా సేద్యము చేయుచుండినవారు, ఇతరగొప్పరైతులవద్ద కౌలుదారులుగాయుండడముగూడా తటస్థించుచున్నది, దీనిని కొంతవఱకు ఆపుచేయవచ్చును దావాలకు యెక్కువడబ్బు వ్యయముకాకుండునట్లు, గ్రామస్థులు, డబ్బుతగాదాలనుగాని, లేక యితరతగాదాలను పరిష్కరించుకొనుటకు, గ్రామకోర్టులనుగాని, పంచాయతీకోర్టులనుగాని, నిజాం గవర్నమెంటువారు స్థాపింపవలెను

చెన్నపురి రాజధానిలో యేప్రకారము గ్రామకోర్టులను యేర్పరచబడియున్నవో, అదేప్రకారము నిజాంరాష్ట్రములో గూడా సాధ్యమైనంతత్వరలో పంచాయతీ కోర్టులను స్థాపించవలయును గ్రామమునసబుకోర్టుయున్నగ్రామములో, పంచాయతీకోర్టు చెన్నపురి రాజధానిలోయుండదు నేను యిచ్చటి గ్రామకోర్టుల ముఖ్యాంశములను మాత్రము సామాన్యప్రజలకు తెలియు నిమిత్తము పేర్కొనుచున్నాను

ఒక గ్రామమునకుగాని, లేక కొన్నిగ్రామములకుగాని ఒకపంచాయతీ కోర్టు యేర్పర్చబడును ప్రతిపంచాయత్ కోర్టు, పంచాయత్ దార్లు, గ్రామపెద్దలుగాయుండుదురు. వీరిసంఖ్య [illegible] [illegible] వకీళ్లసహాయము లేకపోయెను యావారము లేదు యేవకీళ్లకేసు వాదగాని, లేక వారి యేజంట్లుగాని, లిఖితపూర్వకముగా యెవరును సలహాలను పంచాయతు కోర్టువారికి తెలుగుచేయుటకును స్వభాషలోనే ఉత్తర ప్రత్యుత్తరములు, గ్రామస్థుల అనుకూలమునకై, జరుపబడును. [దివాని]సివిల్ కోర్టులతో పోల్చిన ఈకోర్టులలోఖర్చుఅత్యల్పము. ఈకోర్టువారికి స్థిరాస్తికి సంబంధించిన బాకీలుతప్ప, తక్కవబాకీలు ౫౦రూపాయల మొత్తంలకు విచారించుటకు యధికారముగలదు ఇరుపక్షలవారు ఒప్పుకొన్నట్లైన రూ౨౦౦ రెండువందలరూపాయల మొత్తంలకు, స్థిరాస్తికిజెందిన బాకీలుతప్ప తక్కవబాకీలను, వారికివిచారించుటకు యధికారము నొసంగబడియున్నది అయితేవాది, ప్రతివాదులు తమసమ్మతిని కోర్టువారియెదుట యొఱుగ చేయవలెను మఱియుఈకోర్టువారికి[పౌజ్దారి]క్రిమినల్ కేసులువిచారణచేయునధికారముకూడ కలదుస్వల్పనేరములుమాత్రమేవిచారించుదురు పంచాయతిదార్లపై, గ్రామస్థులువారితీర్మానములు పక్షపాతముగానున్నవనిగాని, న్యాయమైనవి కావనిగాని, పైయధికారులకు తెలియచేసినపక్షమున, తద్విషయమైవిచారణసలుపబడును అటుపైన పంచాయతుదారు దోషియని పైయధికారులకు రుజువైనచో, అటువంటి పంచాయతిదారుని తీసివేయుదురు సాధారణముగా ప్రతి పంచాయతిదారుడు మూడుసంవత్సరముల వఱకు పదవియందుండును

పైయంశములనుచూడ, స్వల్పడబ్బు వ్యయముచేయుటవలనే గ్రామస్థులకు న్యాయము లభించుచున్నదని తేటతెల్లమగుచున్నది అయితే పంచాయతిదార్లు పార్టీలకు సంబంధించినవారుగానుండరనియు, మఱియు ఆకారణమున విచారణలు పంచాయతీకోర్టులలో నిష్పక్షపాతముగాను, న్యాయముగానుజరుగవనికొందఱు అనుచుందురు ఇది కొంతవఱకు నిజముగానే యుండిన యుండవచ్చును అయితేపంచాయతీదార్లు, యేపార్టీకిని చెందనివారుగానుండిన, కుల, మత, వర్ణభేదములులేక నిష్పక్షపాతబుద్ధితో మాత్రము కేసులవిచారించిన, యెవ్వరికిని, యెటువంటియాక్షేపణయుండ నేరదు అట్లుండినచో, ప్రతివానికిగూడ యెట్టి గ్రామపంచాయతి కోర్టులలో నమ్మకముకల్గును గాక, రాను గ్రామస్థులువారికి యెటువంటిచిక్కులుకల్గినను డబ్బువిషయమేగాని, మఱియితరయేవిషయమేగాని, పంచాయత్ దార్లవద్దకు సలహాకై పోవుటకటస్థించును.

గ్రామపంచాయతీదార్లను నియమించునప్పుడు ప్రభుత్వమువారు ముఖ్యముగాఒకసంగతినిగను వింపవగును. విద్యావంతులు, లోకజ్ఞానముగలిగినవారుగాను, మఱియు త్యాగశీలురగువారిని పంచాయతుదార్లగానియమింపవలెను వీలైనంతవఱకు యిటువంటివారిని నియమించుటకు ప్రయత్నించవలెను వీరు సాధారణముగా ప్రజలు మెప్పువడసినవారగుదురు

మనరాష్ట్రము మునుపటివలెగాక, అన్నిశాఖలయందు దినదినాభివృద్ధిజెందుచున్నది. బ్రిటిషిండియాలోనున్నట్లే, ప్రతిడిపార్టుమెంటుయేర్పాటుగావించబడియున్నది గడచినయిరువదియైదుసంవత్సరములలో మనరాష్ట్రముపొందిన యభివృద్ధి మహాఘనతవహించినిజాంగారినిశాలవ్యాదయమువలననే గల్గినదని చెప్పవచ్చును నిజాంప్రభుత్వమువారు వారిప్రజలకెవరేకవిధముల బాధకష్టముల పాలగునప్పుడు, సహాయమొసంగుచుండుట యెల్లరకునువిశదంబే ఇప్పుడుగూడను రైతులకైప్రభుత్వమువారు సహాయముచేయుచున్నారు రైతులస్థితిగతులు బాగుగాలేవనినసంగతి వారుయెఱింగేయున్నారు గ్రామపంచాయతీకోర్టులవలన రైతులకు లాభముగలుగునుగాక తద్విషయమును గూడా వారు దృష్టినిలిపి, గ్రామపంచాయతీకోర్టులను త్వరకాలములో స్థాపించిన ముఖ్యముగారాష్ట్రీయరైతులకు గొప్పమేలు నొనర్చినవారగుదురు

ముఖ్యాంశాల వార్తలు

[illegible] దీనగారు మహబూబు నగరు జిల్లాలో [illegible] ప్రభుత్వ [illegible] రూపాయలో రెండుఅణాలమాఫీయిచ్చినారు.

రైలుబండిక్రింద స్త్రీ శవము

౨౫-౪-౪౬ తేదిన పదిరిపురము స్టేషను వద్ద సాయంకాలము ౫గంటలకు ఒకస్త్రీ రైలుబండి తగిలి చనిపోయినది. ఆ పట్టాలపైనమండి దాటుటకు పోవుచుండగా వేంగుతోనుండినచ్చు రైలుబండి యింజనుకు తగులుకొని కొంతవరలోపడి గాయములతగిలి యని పోయినది రైల్వే పోలీసువారు ఆశవము [illegible] తరకు శవమును ఆమెవారసులకు యిచ్చినారు. గాయములు చాల అపాయముగా తగిలినవి ఒక చేయి మరియొకకాలు తునక, తునకగా అయినవి.

జాగీరులో రెండణాలమాఫీ

నిజాంప్రభువుగారి ఘనాతిఘనమహిమనరించి నవాబు మహామ్మదుచిరాగ అలీఖాన్ జాగీరదారుగారి జాగీరులో ౧౩౪౫ ఫ. ఆదీకిస్తులో రూపాయి ౧కి రెండణాలమాఫీనిచ్చిరి

౧౩౪౬ఫ ఇస్ఫందారు ౨౭వ తేదివాడు సికిందరాబాదులోకల గన్నమండిలోని ఒక ఇంటికప్పు కూలుటచే ముగ్గురికి గాయములుతగిలినవి వీరినివెంటనే వైద్యశాలకుచేర్చిరి

మహాకమా నజాయతు ఆబుకారీయుల్కి సర్కారుఆలీ యిష్తెహారు

దీనివల్ల సమస్తజనులకు తెలియచేయటము యేమనగా యిప్పుడు మహాలకు సమానూస సర్కారుఆలీ జిల్లా జిల్లాలలో మరిన్ని జాగీరాతు సరఫ్ఖాసు ముబారకు యిలాకాలలో (ట్రీ టెక్సు పిష్టము, కానిల్ తపున్న జారి అయ్యియున్నది. కనక మహాలకు మహారూస సర్కారుఆలీలో యే మొకాములోనైనను ఈతచెట్లు తాటిచెట్లు నెంబర్లు వేయకుండ మహసూలు యివ్వకుండ గీయుట విషయములో యెవరయినా మొగుబరి చేయుదురో అట్టి మొగుబరి సాబితుఅయినట్టి నేరస్తులపైన విధించబడిన తావాన్ వ జుర్మానమునుండి మొకద్దమా హైసియ్యతు ప్రకారము చెట్లు ౧కి ఒంటికి (౦-౪-౦) యెనిమిది అణాలు [illegible] కు యినాము యివ్వబడును. మొగుబరీకత మొగుబరిదరఖాస్తులో పూరిప్రేత గుంటే మరియు సర్వే నెంబరు యొక్క [illegible] రాహాతుచేసి దరఖాస్తు టప్పా జరియా జిల్లా మొహతెమీమ సాహెబు ఆబ్కారిగారి పేర లేక మహాకమా నజాయతు ఆబుకారి పేర పంపవలయును. సదరు దరఖాస్తులో యెన్ని రోజులనుంచి గీస్తున్నది లేక గీయుటము అయ్యియుండె యెన్ని దినములు అయినది, తెలుపవలెనది. మొగుబరు యొక్క పేరు రహస్యముగా వుంచబడును. [illegible] చేయబడును.

జూబ్లీ సంతోషము

శ్రీ ఇస్మాయీలు ఖుడీర్ మార్కెట్టు ప్రధానోపాధ్యాయులగు శ్రీ వాజపేయయాజుల రామసుబ్బారాయుడు బి ఏ, గారు శరీర ఆరోగ్యవిషయమై విశ్రాంతి గొన్నందున సహాయోపాధ్యాయులు వీడుకోలు సభ జరిపిరి. ... మహారాజశ్రీ ఆసిస్టెంటు ఇన్స్పెక్టరు ... రామనాథంగారు అధ్యక్షత వహించిరి. మహారాజశ్రీ ... గారు ప్రశంసాపత్రమును చదివిరి. ... రామసుబ్బారాయుడుగారు ... సంవత్సరములనుండి ... విద్యాభివృద్ధికి సంతోషించిరనియు, వారిని సంస్థానవిద్యా ... నియమించుటకు శ్రీమహారాణీగారి ... విన్నపము పంపుకొనుచున్నామనియు ... సహాయోపాధ్యాయుల పక్షమున ఆంధ్రోపాధ్యాయులగు బ్రహ్మశ్రీ విద్వాన్ పత్రి కాశీవిశ్వేశ్వరశాస్త్రిగారు ఈక్రింది పద్యనవరత్నములను చదివి కృతజ్ఞతను వెల్లడించిరి.

నవరత్నములు

క. ఏకసభ్యుడ్నగనైనంగాని కలయం
జేకొని మెచ్చి సా
ల్లకుం జాలొటంతలంప మక్కు టనిరా
బంబన్ధితిక్రోసి
దక్షతోరంబుగ నేడు నీతరుగ నా
దక్షాపించె దేవుడు నై
పకటాక్షంబు కొంతయైనపుడు నా
భాగ్యంబు చేకూరునా!

చ. అలుగవు మానసమ్మున ద
యాగుణమే మరి విప్రియమ్ములన్
బల్కవు నోరువిప్పి ప్రియ
వాదివి ధార్ష్యము వించుకేనియున్
సలుపవు నైజుసాధి గుణ
సాంద్రుడ నీవు దోలంగుటద్దిరా
తెలిసెను నాకుకాల మది
దృష్టము గాక మరేమి సద్గురూ!

సీ. తనకొంత మనవిచేసిన సంతసమె కాని
మనమున విసువన్న మాటలేదు
తనకు నైకోటులెందరైనను ప్రేమయేకాని
యధికారగర్వమా యనుటలేదు
తనవలనన్ మేలు గన్నవారల నెరాఖ్యని
స్వార్థతయంబు సుంతైనలేదు
తానొప్పజేసి చేసినని తృప్తియేకాని
తప్పెన్ను దృఢవ్రతంబు లేదు

గీ. అకట! నీవంటిమాన నీయాధికారి
గోలు పోవుచు మాచేసు గా లిపోద
వచ్చుకొనుము చేరితో బుచ్చుగతము
నూరి జనగేయ శ్రీరామ సుబ్బరాయ!

ఉ. అంచితశీలజ్ఞాన బలి
కొంకురపంక్తి గులాబనాసు నా
టించెరజాజుపాటును గ
ఊంచి క్రమంబున నీరుబోసి పో
షించెను రామసుబ్బకవి
శేఖరు డీ బల దోటవమ్మునన్
నించెన నీవపుష్పము ల
నేకము లీపయి భాగ్యమెట్టిదో.

చ. మనమున నున్నమాట యను
మానసుమా నివచించుటెంతయున్
ఘనమగు నేని మదు నెరు
కన్ వివరించును జీవయాత్రకై
ధనికుల గొల్చి రొట్టయిన
ద్రవ్యము గూర్చుము గాని యిట్టి స
జ్జనుడధికారిగా బడయ
జాలము జన్మశతాలకేనియున్

సీ. పనుల యోగక్షేమ మరసెడు నీవంటి
యధికారిలోకపూజ్యాధికారి
ధర్మదీక్షా దురంధరుడైన నీవంటి
యధికారి భువన వంద్యాధికారి
కార్యనిర్వహణ విక్రమశాలి నీవంటి
యధికారి మానసీ యాధికారి
ప్రభుభక్తి భావ తత్పరుడైన నీవంటి
యధికారి రాజమాన్యాధికారి

గీ. దొడ్డగుణముల కెల్ల పేర్వడ్డవాడు
త్వాదృశుడెచూడ యున్న తపదవినున్న
పాదరహితాధికారి శబ్దార్థమరయ
సుగుణ ధామయ! శ్రీరామ సుబ్బరాయ!

సీ. సౌజన్యమ్ము నాల్మయా భ్యాసపారీణత్వమ్ము
ఖ్యాసాటి నీబోధనలకు గాదె?
ఆంధ్రభాషీయ విద్యారుచి చవిజూచి
కవులొటు నీదయా కలనగాదె?
గీర్వాణపార సంప్రీతి వేలమ్మునై
కృతకృత్యులౌట నీకృపనగాదె?
ఉపాధ్యాయ పత్రికా పఠన భాగ్యమున లో
కజ్ఞులై మనుట నీకతనగాదె!

గీ. ఔరా! స్నేహలతా కవితాఖ్య సంఘ
కల్పకము పత్రికా వన్యకావ్య మధుర
ఫలము లొసగుట నీప్రోపుకతనగాదె
భద్రగుణసాంద్ర! రామసుబ్బ కవిచంద్ర

చ. చనవుననేని యేమి యపచారము
సేయుడు జేసినారమో
మనమున నైపుచున్ దమకుమారుల నైగ
గల తూర్మి జూపి దీ
వనలిడుమంచు మాచరణ పద్మము లం
టిడి వేడుచుంటి మో
జనమత వాజపేయ కులసాగర
చంద్రమ! సుబ్బరాట్కవీ!

గీ. కొల్లపురి భాగ్యదేవత కోరి యొసగు
రమ్య నవరత్న పద్మహారమ్ము గొమ్ము
మనవకము మమ్ము కలసిన మరలరమ్ము
శుభముగను బొమ్ము శ్రీరామసుబ్బరాయ!

బాలికల ఉన్నతపాఠశాల

హైదరాబాదు

విరాళముల కై కృతజ్ఞతా సమర్పణము

మందిర నిర్మాణనిధి కమిటీ జనవరి ౧౫తేది

[౧] మ రా శ్రీ సోమారపు ... గారు గుత్తేదారు కరీంనగరము రు ౧౦, [౨] మ రా. శ్రీ కే. రఘునాథమల్ బ్యాంకరు రు ౫౦౦ [౩] మ రా శ్రీ రామచంద్రనాయకుగారు ఎం ఏ బారిస్టర్, రు ౧౦౦ [౪] ఒక అజ్ఞాని హైదరాబాదు రు ౫౦౦.

మొత్తము రు ౧౧౧౦

ఇతర విరాళములు

[౧] మ రా శ్రీ సోమసుందరంగారి ... రా హనుమకొండ రు ౧౦, [౨] బొంత హనుమంతరావుగారు [నిమ్మపల్లి] సిరిసిల్ల ... విరాళము రు ౫ [౩] మంత్రిప్రగడ వేంకటేశ్వరరావుగారు ప్రచారకులు [హైదరాబాదు] ఖమ్మం ... విరాళము రు౪-౧౩-౦

మొత్తము రు ౧౯-౧౩-౦

పై దాతలకు పాఠశాలపక్షమున కృతజ్ఞతావందనములు

ఋ॥ రామకృష్ణారావు
మా॥ హనుమంతరావు
కార్యదర్శులు

* * * *

బొంబాయి గవర్నమెంటు
డ్రాయింగు పరీక్షా ఫలితములు

ఈక్రిందివారు ఉత్తీర్ణులైనారు —

[౧] కె అనసూయాదేవి, [౨] సవితా వి, [౩] ఆర్ శారద, [౪] ఆర్. లీల, [౫] ఆంబూతాయి

ప్రకటించఁబడని వ్యాసములు

[౧]పాటాలవాగీయులో మాకీలు అనువిషయ ము నుగూర్చి మాకు చేరినలేఖను వారివివరాలేదు వ్రాతమున్నను ఊరు పత్తావివరములు లేనందువ లన, అందువిలేఖరి ఒక్కమాటుగమందవలసిన యాగానుందుంచలేదను, అలేఖను ప్రకటించ జాలము

(౨)నిరోజుని చేవమాత్రమున్నను ఊరు ,ప త్తావివరము లేనందువల్ల ఎవరు లేఖను వ్రాసిన దినగానవచ్చజాలక "శ్రీలువిన్నారా" అనుశీ ర్షికక్రింద వచ్చినటువంటి "ఆంధ్రస్త్రీ"వ్రాసినలేఖను ప్రకటించజాలకున్నాము.

స్వదస్తూరపరుడు,



గోలకొండపత్రిక

ధాత నామ సం॥ పుష్య బ॥ ౬

సోమవారము

మతశాఖా నివేదిక

మన ప్రభుత్వ మతశాఖవారు ౧౧ సంవత్సరములనివేదిక (౧౩౩౪ ఫ నుండి ౧౩౪౫ ఫ వరకు) ఒక్కసారి త యారుచేసినారు ౧౧సంవత్సరములకాల ముపోకుండి ఇప్పుడు అన్నిఏండ్ల పరిపా లనావిషయమును ఒక్కసారిని వేదికగ ప్ర కటించుట ప్రభుత్వమువారికే విశారమ నిపించిన, తదితరుల అభిప్రాయము సంగ తి వేరుగచెప్పవలెనా' వెనుకటినాజిమ గారికి తీరికలేనందున నివేదికప్రకటనము ఆలస్యమైనదంగితి కొంతవరకు నిజము కావచ్చునని ప్రభుత్వమువారు సరిపెట్టు కొనినను, ౧౧ సంవత్సరముల విషయ ములనుకూడ ఒక్కసారి నివేదికతయా రుచేయుటకు తగినంత తీరిక ఇప్పటినాజి ముగారికి ఉన్నదని ఊహిం చవలసినదే నా' తీరికలేదను కారణముఒకటి, రెం డు, మూడుసంవత్సరములవరకు మాత్ర ముచెల్లవచ్చునుగాని ౧౧ సంవత్సరముల కాలము తీరికలేకయుండుటా? లేదు, తీ రిక లేదనుకొందము, అప్పుడు నివేదిక ప్ర చురణముకు తగినవ్యాప్తి చేయు విష యమై ఇంతకాలము ఆలోచించక ఊర కుండవచ్చునా' కనుకనే (ప్రభుత్వముపా రు తీరికలేదనుకారణము "కొంతవరకు" మాత్రమే చెల్లునని యు మొత్తముమా ద ఇది "విశారమైనప్పటి" యనియు అ భిప్రాయపడుట ఎంతమాత్రము ఆశ్చర్య కరము గాదు కాని, ఇంతస్వల్పకాలపు నివేదికవలనైనను ఇప్పుడు తయారుచేయుట కష్టమన్నీకలచి, ప్రాతసంవత్సరముల విష యములనువదలి వేయక, ఓపికతో వాటి నన్నిటిని ...

మతశాఖవారికిని ఖర్చుచేయుటకు నిర్ణయించబడిన మొత్తము రూ ౧౩౨౨౦౦. ఇప్పుడుమనపార్శిశాఖిక శాఖకై నిర్ణయించబడిన మొత్తము రూ ... లక్షలచిల్లర. మనరాష్ట్రమందు పరి శ్రమలను అభివృద్ధిచేసి ఇప్పుడు సంపాదన లేక కడుపునిండ అహారములేక కష్టపడు చున్న అనేకులకు తగినసంపాదనకల్పిం చవలసినఅవసరము ఎక్కువగ గలదు అందుకుప్రభుత్వమువారు ఖర్చునుభరిం చవలసియుందురు చాలినంత ద్రవ్య ములభించదనుకారణముచే ప్రభుత్వము వారు నిర్బంధప్రాథమిక విద్యావిధాన మునకు అంగీకరించి యుండలేదు అనగా నిర్బంధప్రాథమికవిద్యను వ్యాపిం పజేయుట ముఖ్యావసరమని ప్రభుత్వ మువారు ఒప్పుకొనినట్లేగదా' ఇట్లు నా గరకరాష్ట్రములకు చాలముఖ్యమైన అభివృద్ధికార్యములు ద్రవ్యాభావకార ణముచే నిలచిపోవుచుండుట ప్రభుత్వ మువారికే సంతాపకరమనిపించుచున్న ది కాబట్టి మేమునిర్బంధప్రాథమికవి ద్యావ్యాప్తి కార్యమునకు ఖర్చును సమ కూర్చుకొనువిషయమై ఇదివరకు చేసిన సూచనలతోపాటు, ఇప్పుడుచేర్చున దేమ న, మతశాఖనుసంస్కరించి, ఇప్పుడీశాఖ పై వ్యయమగుచుండు మొత్తములో న్యా యముగ తగ్గించ సాధ్యమగుదానిని త గ్గించి, మిగిలించుకొనువిషయమును ప్ర భుత్వమువారు ఆలోచించవచ్చును. ఇ పుడు మతశాఖకు అప్పగించబడిన విధు లలో తగ్గించి లాభకరముగను, న్యాయముగను ఇతరశాఖలకప్పగించ వీ లైనవాటిని అప్పగించియు మతశాఖపై ఖర్చును, అక్లైబారముకుతగ్గించువిషయ మును ప్రభుత్వమువారాలోచించవచ్చు ను మతసంబంధములైన దానధర్మముల వంటివనులు ఆధునికనాగరికతలో ప్రభు త్వమునకు భారమేయని తలచెదము ఈఖర్చును తగ్గించువిషయము మేము ఇపుడు క్రొత్తగాసూచించుచుదికూడకా దు ఇదివరకేఒకసారిఆయవ్యయనివేదన పత్రమందు ఆర్థికమంత్రివర్యుడు ప్రతి ప్రభుత్వశాఖలోను ఖర్చు తగ్గించుటకు చాలఅవకాశమున్నదని అభిప్రాయపడి యుండిరి ఆసూచనను అమలుపరచు టయే మేమిపుడు చేయు సూచన,

రజతోత్సవమునకై సెలవులు

నిజాంప్రభువుగారి రజతోత్సవ సందర్భము న నిజాంరాష్ట్రమందంతటను ఆయుదురోజుల సెలవు ఇవ్వఁబడునని తెలియుచున్నది కాని ఇంతవరకు ప్రభుత్వపక్షమున ప్రకటించఁబడలేదు. రజతోత్సవ సందర్భమున భాగ్యనగరములో నూతన నిర్మాణముల కై రెండు లక్షల రూపా యల ఒరాబర్డు ఆంగీకరించఁబడెను కాని ఇంతే వరకుఆయిన వ్యయము మూడున్నరలక్షల రూ పాయాలని తెలియుచున్నది ఈనిర్మాణమున కు వలయుద్రవ్యము ఇటలీనుండి తెప్పించబడె హైదరాబాదు పురపాలకసంఘమువారు ...

నిజాంరాష్ట్ర పరిశ్రమాభివృద్ధి

ప్రభుత్వమువారు చురుకుగా ప్రయత్నములు సాగించుటకు పూనుట

ప్రయుకమ్యూనిక్కు

మరువ నిజాంప్రభుత్వమువారి రైల్వేశాఖ యొక్క చీఫుకమర్షియల్ మేనేజరుగారు ప్రక టనార్థమై మాకీక్రింది ప్రెస్ కమ్యూనిక్కును పంపినారు —

మరువ నిజాంప్రభుత్వమువారు తమరా ష్ట్రములో పరిశ్రమలఅభివృద్ధికై చాలచురుకు గా యత్నములను చేయుచున్నారు ఈరాష్ట్ర మందు వాణిజ్యమందున, పరిశ్రమలయందును పెట్టుబడిపెట్టుటకుపూనుకొనువా రికి అన్నివిధములప్రోత్సాహము నొసగుట కు యత్నించుచున్నారు ... భూమి, ... సౌకర్యము మున్నగువాటిని ఒసగెదరు

హైదరాబాదు, సికింద్రాబాదు నగరములు ... లక్షలకు పైబడినజనసంఖ్య కలిగి ప్రక్క ప్రక్కనుండు పట్టణములు ఈనగరములతుం డి భారతదేశమందలి అన్నిముఖ్యపట్టణము లకు రైలుమార్గములుగలవు ... రైలుమార్గ ముసండి ఈరాష్ట్రములోని ముఖ్యస్థలములకు రోడ్లమీదుగా బస్సులు "నిజాం-రైల్వే ... డు ట్రాన్స్పోర్టు డిపార్టుమెంటు" చే నడిపించ బడుచున్నవి ఈరాష్ట్రముయొక్క జనసంఖ్య ... కోటి ... లక్షలు.

ఈరాష్ట్రమందు పరిశ్రమావకాశములు ... స్వాంతములలో పరిశ్రమలను వృద్ధిచేయుటకు ప్రత్యేకముగ నొకకమిటీ ఏర్పరచఁబడినది ఈ ఉపసంఘమువారు మరువ నిజాంప్రభుత్వ మువారి రైల్వేయొక్క చీఫుకమర్షియల్ మేనే జరుగారిని రాష్ట్రమందలిప్రజలకు ఇక్కడపరి శ్రమలను పెంపొందించుటకుగల అవకాశముల ను, ఆట్లుపరిశ్రమాభివృద్ధికై పూనుకొనువారల కొసగఁదలచఁబడిన సౌకర్యములను తెలియఁబర చుటకై కోరియున్నారు కొట్టిపరిశ్రమలయం దు అభిరుచిగలవారలు ఆధికారిగారికి తెలు పుకొనినవారు అన్నివిధముల సహాయముచే యుటకు సంసిద్ధులైయున్నారు

హైదరాబాదు పురపాలకసంఘ సమావేశము

గతశనివారము ఉదయమునకై సమావేశము జ రిగె పురపాలకసంఘ భవనములోజరిగెను ... ... గారి గౌరవార్థమై విందు ... ... కార్యక్రమము ... ... తర్వాత కార్యక్రమములోనుండిన అనేకఅంశ ములు చర్చించఁబడెను

శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయము

... ...

హైదరాబాదులో ప్లేగుగల వీధులు

ఈదిగువగల వీధులు ప్లేగుగలవిగా ప్రకటించ బడినవి—

౧ బెయ్యాలాల్ దర్వాజ, ౨ అందరోని లాల్ దర్వాజ, ౩ కర్వాననగరము, ౪ ... ౫ ... ఘూల్ పేట, ౬ ... ౭ ... ౮ ... ౯ ... ౧౦ ... ౧౧ ... ౧౨ ... ౧౩ ... ౧౪ ... ౧౫ ... ౧౬ ... ౧౭ ... ౧౮ ... ౧౯ ... ౨౦ ... ౨౧ ... ౨౨ ... ౨౩ ... ౨౪ ... ౨౫ ... ౨౬ ... ౨౭ ... ౨౮ ... ౨౯ ... 30 ... ౩౧ ... ౩౨ ... 33 ... ౩౪ ... ౩౫ ... ౩౬ ... ౩౭ ... ౩౮ ... ౩౯ ... ౪౦ ... ౪౧ ... ౪౨ ... ౪౩ ... ౪౪ ... ౪౫ ...

ప్లేగు

ఆయా తేదుల అర్ధరాత్రివరకు ప్లేగు, తగిలిన వారలయొక్కయు, మరణించినవారలయొక్క యు సంఖ్యలిట్లున్నవి ... ప్లేగు తగిలినవారు ... మరణించినవారు ... మొత్తము తగిలినవారు ... మరణించిన వారు ౧౩౪

చెరువునిర్మాణము

ఉస్మానాబాదుజిల్లా ... తాలూకా లోని ... చెరువు నిర్మాణమునకై ... లక్షల రూపాయాలకు ... ఈనిర్మాణము ... ఆరంభించ బడును.

రోడ్డునిర్మాణములు

నల్లగొండ-దేవరకొండ రోడ్డు నిర్మాణము ... ... ప్రభుత్వమువారు అనుమతించిరి.

మహబూబునగరము జిల్లా ... ...

పింగిలి జనార్దనరెడ్డిగారి స్మారకదినోత్సవము

ఈ ఉత్సవము నిన్న సాయంకాలము ౫-౩౦ గంటలనుండి ఈ హైదరాబాదునగర మందలి రెడ్డివిద్యార్థివసతిగృహమందు జరిగెను. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తియగు నవాబ్ మిర్జా యార్ జంగు బహదరుగారు అధ్యక్షతవహించిరి. రాజాబహదర్ వేంకటరామారెడ్డి ఓ బి ఇ., హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మారెడ్డి, పింగిలి వెంకటరామారెడ్డి, పింగిలి కోదండరామారెడ్డి, రామచంద్ర నాయక [ఆంధ్రమహాసభ స్థాయిసంఘము యొక్క అధ్యక్షు] కార్యదర్శులగు కొండా వెంకటరంగారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, ముందుముల రామచంద్రరావుగారు మున్నగు పెద్దలు సభనలంకరించి యుండిరి.

వి బి నరసారెడ్డిగారి ప్రతిపాదనపై నవాబ్ మిర్జా యార్ జంగుగారు అధ్యక్షస్థానమలంకరించిరి. పి.వి నరసారెడ్డిగారు గతవర్ష నివేదికను చదివిరి. తర్వాత రామచంద్రనాయకుగారు ఉపన్యసించుచు, ప్రతిసంవత్సరము పింగిలిజనార్దనరెడ్డిస్మారక విద్యార్థి వేతనము నొసగుటకు ముందు జనార్దనరెడ్డిగారి జీవిత చరిత్రయందలి ప్రతి విషయము మెనను జ్ఞాపకము చేసికొనవలెనని... విద్యార్థులకు సహాయముచేయుచుండిరనియు చెప్పిరి. ...రెడ్డిగారు తమ తండ్రిగారికి ప్రతివారము వ్రాయు జాబులలో వసతిగృహము నందు...

[illegible]

ఆంధ్రసోదరీసమాజ సమావేశము

శ్రీమతి కే-కృష్ణాదేవి దేశముఖిని గారి అధ్యక్షోపన్యాసము

౨౮-౧-౩౭ శుక్రవారం ౪గంటలకు బాలికల ఉన్నతపాఠశాలలో (సుల్తానుబజారు) ఆంధ్రసోదరీసమాజ సమావేశమున అధ్యక్షురాలు శ్రీమతి కే-కృష్ణాదేవి [దేశముఖిని]గారు చేసిన ఉపన్యాసము

స్త్రీవిద్య

"స్త్రీలకువిద్య అత్యావశ్యకము. స్త్రీలు విద్యగలవారేని గృహకృత్యములు చక్కగా నెరవేరును. మరియు బాలబాలికలను సుశిక్షితుల జేయగలరు-విద్యవలననే గదా సంసారములు సార్థకంతములగుట-విద్యవలననే దుఃఖము సుఖముగా మారును-విద్యవలననే దేశ మతభాషాభివృద్ధియగును. వేయేల సర్వసుఖములు విద్యాధీనములే [విద్యావిహీనః పశు] అను ఆర్యోక్తిరీతిగా విద్యలేనివారు పశుసమానులే. పశువువలె కష్టపడి మానవులకు ఆహారముకూర్చుచున్నది-ఇదియును కొంతమేలేకదా! కాని విద్యలేనివారు తమసంఘమునకు నపకారము జేయుచున్నారు...

[illegible]

బాల్య వివాహములు

బాల్యవివాహము జేయుటచే యెన్నియో నష్టకష్టములేగాని సుఖమేమాత్రములేదు. బాల్యమందే వివాహము జేసినట్టయితే విద్య మొదలే చెడును...

ఉద్యోగివిషయములు

...

పురపాలకసంఘపు ఎన్నికలలో రామచంద్ర నాయకుగారు గెలుచుట

పురపాలకసంఘములో ... వామనరావు గారి స్థానమునకై జరిగిన ఎన్నికలలో రామచంద్రనాయకుగారు గెలిచిరి. వారు పున్నయ్యలా లంకర్తుపై మెజారిటీలో నెగ్గిరి. ఎన్నికలలో హాకీంరాయణదాసుగారి పోటీ చాల తీవ్రముగా నుండెను.

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వపు రైల్వే

గోలకొండ, గండిపేట యాత్ర

(మా విలేఖరి)

౩౧-౧-౧౯౩౭ వాడు సికింద్రాబాదు రాణిగంజునుండి ౧౧గం ౩౦ని లకు సర్కారు రైల్వే బస్సులు ౧౧, సుమారు ౩౦౦మందిని ఎక్కించుకొని ఒకటివెళ్లెను. పురోద్యానము [బాగే ఆమ్మా]లో, ౧౦నిమిషములాగి, అటనుండి ఫతె మైదానము, కోరిగేటు, నయాపూల్, పురానాపూల్ సాహుకారీ కార్వాన్ మీదుగా పోయి గోలకొండ పాహిగుంబదువద్ద నిలచెను. ౩౦ నిమిషములు అచ్చట చూడదగిన ముఖ్య విషయములను చూపించి అక్కడినుండి గోలకొండకు...

[illegible]

శాశ్వత సెలవుదినము

...

అలహాబాదు చీఫ్‌జస్టిస్

హైదరాబాదు ఇప్పుండాఫు ౨౯—౧—

అలహాబాదు చీఫుజస్టిస్ (మీర్ మజ్లిస్)యగు సర్ మహమ్మదుషా సులేమాన్ గారు, ఉస్మానియా విద్యాపీఠపు ఒహుమానములు పంచిపెట్టు సభాసందర్భమున హైదరాబాదునకు ౧౩ఫిబ్రవరి తారీఖున దయచేయుచున్నారు. ఇదేరోజు ఉస్మానియా విద్యాపీఠపు సభలో నుపన్యసింతురు. మరుసటిరోజు వీరికి, హైదరాబాదు హైకోర్టు మీర్ మజ్లిస్ యగు నవాబు మిర్జా యార్ జంగు బహద్దరుగారు గౌరవార్థము విందుచేయుదురు. మాదినము హైకోర్టు న్యాయమూర్తులపక్షమునను, మీర్ మజ్లిస్ గారి పక్షమునను హైకోర్టులో విందుచేయబడును.

హైదరాబాదు బ్రహ్మసమాజము

హైదరాబాదు బ్రహ్మసమాజవక్షమున ఈ దిగువవిధమున సమావేశములు జరుగును... ఆంగ్లేయ భాషయందు ఉపన్యాసములు జరుగగలవు.

౧౯౩౭ ఫిబ్రవరి ౧౬వ తేదీ సాయంత్రం ౬గం... ఎం ఏ. గారు "బ్రహ్మసమాజ..." ...

[illegible]

స్వాతంత్ర్యదినోత్సవము

...

ప్రకటన

డాక్టరు. బి.ఆర్-నాయకు, డెంటల్‌సర్జను, వియన్నాయూనివర్శిటీ, గారు వారియొక్క దంతవైద్యశాల, గల్బాబుకు ఎక్సెల్సియర్ సినిమా హాలుప్రక్కన 1162 నెంబరుగృహమునందు తెరుచుటకుగాను విదితముగావించుచున్నారు.

డాక్టర్ నాయకుగారు సర్వజనులకు తమవైద్యశాల ప్రాముఖ్యతను తెలుపుచు, వారికృతజ్ఞత నిండుమాలమున తెలియజేయుచున్నారు

సలహాకాలము ఉదయం 8గంనుండి 12గం.

సాయంత్రము ౪గం నుండి ౬ గం

మరట్వాడా వార్తలు

లాతూరు వార్తలు

ఉస్మానాబాదు ఇస్ఫందారు ౨౫ — గతవారములో గల చలిచే పైరులకు చాలా నష్టము కలిగినది. ఖరీఫ్ కిస్తు వసూలు చేయబడుచున్నది. వ్యవసాయ పరిస్థితులు బాగులేనందున శిస్తు చెల్లించుటలో రైతులు కష్టపడుచున్నారు. చాలా హీనస్థితియందున్న కొన్ని గ్రామముల ఖరీఫ్ కిస్తు ఆపియుంచబడుటకుగాను కలెక్టరు వారు పైకి వ్రాసినట్లు తెలియుచున్నది.

సర్కారి బస్సు ఒకటే చాలదు

నారాయణపేట, ఇస్ఫందారు ౨౫ — ఈ గ్రామము మిక్కిలి జనసంఖ్యగలదై వ్యాపారమునకు ముఖ్యస్థానమై యున్నది. ఇందుచే రాకపోకలు విశేషముగానుండును. కాని యిక్కడనడచు నవ్వక్కర్ సర్కారు బస్సులో ౧౨-౧౫ ప్రయాణీకులకుమాత్రమే సరిపోవునట్లుండుటచే మిక్కిలిగా ప్రయాణీకులకు చాలా నష్టము కలుగుచుండును. నవ్వాబ్‌పేట - మహబూబునగరము నడచు బస్సు ఈ గ్రామములో ౧౦ నిమిషములుమాత్రమే నిలుచును. కాని ఇక్కడి పరిస్థితులనుబట్టి తక్కువలో తక్కువ అరగంటకాలమైనను నిలుచుట అవసరమైయున్నది.

దేవాలయము ముందటినుండి మహమ్మదీయ శవములు పోవచ్చును

ఆత్రాఫ్‌బల్దా తాలూక్దారు గారి తీర్పు

బీదరు, ఇస్ఫందారు ౨౫ — పశ్చిమ తాలూకా బాగు ఆత్రాఫ్‌బల్దా మండలాధికారియగు నవాబు నిసారుయార్జంగు బహద్దురుగారు పర్యటన చేయుచు జహీరాబాదు గ్రామము విచ్చేసి, తహశీలు మరియు మాధ్యమిక పాఠశాల పరిశీలన చేసిరి. అందు విద్యార్థులు, చేతిపనులు, బాలభటులను మిక్కిలి కొనియాడిరి. అదియే కాదు పైవారి అభివృద్ధికై ద్రవ్యసహాయము నిడి పైకి తగుశ్రద్ధ గాగ్రహాయుదురని వాగ్దానమిచ్చిరి.

ఈ గ్రామములోగల వీరభద్రస్వామి దేవాలయము ముందటనుండి మహమ్మదీయుల శవములు తీసికొనివెళ్లకూడదని నిషేధించిరి. అందుచే హిందూ మహమ్మదీయులలో మనస్పర్థలు ఏర్పడి, విచారణలో యుండెను. ఆవిచారణ పైమండలాధికారిగారివద్ద నివేదించబడెను. అంతవారు, "రాజబాట మరియు సర్కారి దర్వాజాకును దేవాలయపు ఆవరణకును ఏలాటి సంబంధము లేదు. రాజబాటయందు రాకపోకలు జరుపుటకు ప్రతివ్యక్తియు హక్కుకలిగియున్నాడు. కావున పురాతనమునుండి జరుగుచున్నట్లు రాజబాట పైనుండి మహమ్మదీయ శవముల రాకపోకలు అటంకపరచబడరాదు" అని తీర్పు చేసిరి.

జపానులో పరిస్థితులు

జపానులో సైనికాధికారుల దౌర్జన్యమునకు మంత్రివర్గము వారికి ప్రతిష్టంభన యేర్పడుటచే వారు రాజీనామా నిచ్చిరి. కొవితర్వాత ప్రధానమంత్రి ఎవరు కాదలెనను విషయమున సైనికాధికారులలో పరస్పర సమాధానము కుదరక పోయెను. జపాను చక్రవర్తిగారు అప్పుడుపూర్వము యుద్ధమంత్రిగనుండిన (జపానుకోడు) జనరల్ హయాషిగారిని మంత్రివర్గము నేర్పరుపగోరిరి.

సంయుక్త రాష్ట్రీయ ఎన్నికల సంరంభములో వివిధపక్షములు

అల్లరికి పూనుట

లక్నో, జనవరి ౨౭:— సంయుక్త రాష్ట్రీయ శాసనసభకు అభ్యర్థులుగా నిలిచినవారల పక్షమువారు లాఠీలు మున్నగు ఆయుధములను పట్టుకొని ప్రతిపక్షముల కక్షిదారులలో భయపెట్టుచున్నందువలన లక్నో నగరపు మేజిస్ట్రేటుగారు ౫గురికంటె ఎక్కువమంది ఒకటిగచేరి ఆయుధములనుపట్టుకొని తిరుగరాదని ఆజ్ఞాపించిరి.

ఢిల్లీలో కాంగ్రెసు ప్రచారమునకు అటంకములు

ఢిల్లీ, జనవరి ౨౭:— ఎన్నికల సందర్భముగ శ్రీమతి సత్యవతి కమలాదేవిగారు ఖరీకోటలో కాంగ్రెసు వాలంటీరులను నిన్న భోజనమునకు పిలువగా కొందరు [illegible] వచ్చి సభ జేసిరపుడు కమలాదేవిగారు ఉపన్యసించుచుండగా, కొందరు అల్లరిజేసి సభను భగ్నముచేయ యత్నించిరి. కాని విఫలులైరి. కమలాదేవిగారు గ్రామములందు [illegible] లాదేవిగారికి పుష్పకంకణము ఒసంగి సత్కరించిరి. చందాలు వసూలయ్యెను.

నరేంద్రమండలి సమావేశములు

ఢిల్లీలో సమావేశమైన నరేంద్రమండలియొక్క స్టాండింగ్ కమిటీ సమాఖ్య ప్రభుత్వ సంబంధమగు ఒడంబడిక పత్రమును పరిశీలించుటపూర్తికాగానే జనవరి ౨౯వ తేదినాడు స్టాండరకమిటీ చేతను, వివిధ సంస్థానములకు చెందిన సంఘముల చేతను సూచించబడిన సవరణలను బట్టి సమాఖ్య (ఫెడరల్) ప్రభుత్వము సరిపోజనలలోబడియుండు ప్రత్యేక విషయములను గూర్చి ఆలోచించసాగెను.

హి. ఘ. హ. నైజాం స్టేటు రైల్వే

నోటీసు.

హైదరాబాదు ది. ౨ నుండి భోనగిరివరకు ౧—౨—౧౯౩౭ తేదీ నుండి లైటు ప్యాసింజరు సర్వీసు

ఇప్పటినుండి యీ బండ్లలో మూడవతరగతి ప్రయాణీకులకు మాత్రమే చోటుదొరకును. ౧, ౨ తరగతి ప్రయాణీకులు, ౨౪ గంటలు ముందుగా స్టేషను మాష్టరుకు తెలిపినయెడల సికింద్రాబాదుగాని, స్టేషను మాస్టరు హైద్రాబాదు డి. ఎ. కిగాని తెలియజేయవలెను.

సికింద్రాబాదు, దక్కన్
జనవరి ౨౯, ౧౯౩౭

(సం) ఏ. డబ్ల్యు. నాట్స్
ఏజంట్. చీఫ్ ట్రాఫిక్ మేనేజరు మొదలగువారు.

బీహారులో ఎన్నికల సంరంభము

రాజేంద్రబాబుగారిని తిట్టి అల్లరిచేయుట

హాజారిబాగ్, జనవరి ౨౩:-

కాంగ్రెస్ అభ్యర్థియగు కే. బి. సాహీగారిని సమర్థించుచు బాబురాజేంద్రప్రసాదుగారుపన్యసించుచుండగా అతని ముఖముయెదుట నల్ల జెండాలు వేయబడెను. రాజేంద్రబాబుగారిని తిట్టిరికూడను. సభ్యులు ఉద్రేకపూరితులుకాగా రాజేంద్రబాబుగారు వారిని శాంతిపరిచిరి. గుంపులో నొకమండ గ్రుచ్చి తిరిగి అల్లరిచేయ ప్రయత్నించిరి. కాని అంతకుపూర్వమే రాజేంద్రుడు తన ఉపన్యాసములు ముగించెను. బహిరంగసభలో రాజేంద్రబాబుగారు ఋణావిషయమై ప్రస్తావించుచుండగా, ప్రతిపక్షీయుడు మనిషి, సభలోనికి జొచ్చి కేకలు వేయప్రారంభించెను. సభాసదులకు ఆగ్రహముకలిగెను వారతనిని కొట్టబోయిరి. కాని, రాజేంద్రబాబుగారు ప్రజలను శాంతపరచిరి. సభికులలో చాల ఉద్రేకము ప్రబలెను.

పాట్నా జనవరి ౨౩ -

ప్రతి పోలీసుస్టేషనుమీద వాయువిమానము కాంగ్రెస్ ప్రచారకరపత్రములను పడవేయుచుపోయెను. ఈ కరపత్రములపై పండితనెహ్రూ, సర్దార్ పటేలు, రాజేంద్రబాబుగారి సంతకములుకలవు. ఈ వాయువిమానము నేడు బీహారంతయు తిరిగి కరపత్రములు వేసెను. పాట్నాలోగూడ ఈ విమానముపైనుండి కరపత్రములు వేయబడెను.

ఫ్రాన్సు తుర్కీల భేదము కుదుట బడుట

జనీవా. జనవరి ౨౩ -

అలెగ్జాండ్రెట్టా డాంజిగ్ సమస్య విషయమై నేడు జరిగిన రాయబారము తో సంతృప్తి గనండెను. ఫ్రెంచి తుర్కీ ప్రతినిధులసమావేశమునకు నేడుదయమున ఈడెన్ గారునువచ్చిరి. ఇరుపక్షములవారును కోరినందుచేత వారికిసమాధానము కుదుర్చుటలో డ్పడిరి. శాశ్వతము గు సమాధానము కుదురవలెనని ఫ్రెంచివారుకోరుచున్నారు. కాని సాంజక్ అలెగ్జాండ్రెట్టాలకు నిజమయిన స్వాతంత్ర్యములేకున్నదనియు, ప్రస్తుతము తాత్కాలిక సమాధానమును కుదుర్చుకన్నచో, తరువాత శాశ్వతపు సంధినిగూర్చి ఆలోచించవచ్చుననియు తుర్కీప్రతినిధులు సూచించినారు. డాంజిగ్ సమస్యను పరిష్కరించుటకై ఏర్పడియున్న ప్రత్యేకకమిటీ యీ సూత్రమునకు అంగీకరించినది. సూక్ష్మములు వివరములను పూర్తిచేయుచున్నారు. లేక్షు సమాధానము నాటికి కార్యరూపమునకు తేవలెను. జనీవాకూడ చెప్పుటకు తలనొప్పిబడియుండుటచే, ప్రసమాధానము కుదురుటకు గొప్ప అటంకము లేవియులేనట్లు తోచుచున్నది. క్రొత్త హైకమిషనరును నియమించవలెననియు, ఇంకనుతక్కువచేయబడినప్రాంతమందు జాతిసమితియొక్క అధికారమును గుర్తించవలెననియు సమాధానపు షరతులందు చేర్చబడినటుల నమ్మబడుచున్నది.

అలెగ్జాండ్రెట్టా విషయమై ఏర్పడిన తగాదాను పరిష్కరించుకొనుటకు ఫ్రెంచితుర్కీల ప్రతినిధులు ముఖ్యసూత్రవిషయమున సమాధానపడిరి తుర్కీప్రతినిధుల కోరికననుసరించి ఆమోదింపబడిన సంధిప్రకారము సాంజక్ రాజ్యభాగమునకు జాతిసమితి స్వాతంత్ర్యమును గ్యారంటీచేయుచున్నది. సిరియన్ రాజ్యములో అంతర్భాగమై యున్నంతవరకు సంపూర్ణమైన స్వేచ్ఛయివ్వబడినది. ఫ్రాన్సు తుర్కీలమధ్య కుదిరియున్న సంధిననుసరించి, శత్రువులబారినుండి సంరక్షింపబడును.

౧౨ వ పేజి చూడుడు.

కడపటి వార్త

జెనీవ, జనవరి ౨౭:-

సిరియాయందలి అలెక్సాండ్రియా, అంటియోకు నగరముల సమస్యవిషయమై టర్కీ-ఫ్రాన్సు ప్రభుత్వములకు ఏర్పడినవివాదము సౌమ్యమగు విధమున పరిష్కరింపబడినది రాజీసంభాషణలు జరుపుచున్న రెండుదేశముల ప్రతినిధులు అన్ని విషయములను గురించియు రాజీపడిరి గాని ఈ రెండు నగరములందును ఏభాష ప్రభుత్వభాషగ నుండవలయునను విషయమై తీవ్రమగు భిన్నాభిప్రాయము లేర్పడెను టర్కీభాష సర్కారుభాషగ నుండవలయునని యు రెండవభాషనుగురించి సమితిసంఘము వారు నిర్ణయమొనగవలయుననియు టర్కీ ప్రతినిధి పట్టుపట్టెను కాని ఈసూచనను ఫ్రాన్సుప్రతినిధి అంగీకరింపలేదు భేదాభిప్రాయమువల్ల రాజీసంభాషణలు భగ్నమగునను భయముకూడ వ్యాపించెను అట్టి భయమిపుడు తొలగి ఈవిషయమై రెండు దేశముల ప్రతినిధులు రాజీపడిరని వార్తవచ్చినది టర్కీభాషయే సర్కారుభాషగ నుండవలయుననియు, రెండవభాష ఏదిగానుండవలసినది, ఆ భాషకు ఎట్టిప్రాముఖ్య ముండవలసినది జాతిసమితివారు నిర్ణయింపవలయునను షరతులతో ఈరాజీపడిరినది ఈరాజీవివరములను రెండుదేశముల ప్రతినిధులు తమప్రభుత్వములకు పంపియున్నారు

పరదేశములో రషియాదేశీయునిహత్య

పారిస్ జనవరి ౨౭ –

రషియాదేశపు ఆర్థికవిషయములందు ప్రత్యేకపరిశోధన మొనర్చినవారును, పత్రికాప్రతినిధియు నగు నవచమగారిని వీధులలో పట్టపగలు తుపాకితో కాల్చి చంపఁడిరి రాజకీయకారణములననుసరించి ఈహత్య జరిగినదని అన్నిపత్రికలు వ్యాఖ్యానములు ప్రకటించుచున్నవి మాస్కోవిచారణయందు నిందితులుగ నున్నవారు నిర్దోషులని నిరూపించుటకు తగినసాక్ష్యమువీరు యివ్వతగిన స్థితియందుండిరనియు ఈకారణమువలన రషియా జి ఐ డి శాఖవారు వీరిని చంపించిరని కొందరు అభిప్రాయ పడుచున్నారు. తెలుపుమన్నాడు. జర్మని సైనిక సన్నాహములకు సంబంధించిన పూర్తి వివరములు వీరికి తెలిసియుండుటచే జర్మనివారే ఇతనిని చంపిరని మరికొందరు అభిప్రాయ పడుచున్నారు

బెంగాలు నాగపూరు రైల్వే సమ్మె స్థితి

ఇంకాపలుగురు సమ్మెలో చేరుట

ఖరగ్పూరు జనవరి ౨౫ –

బి యన్ ఆర్. సమ్మె ప్రారంభమైనేటికి ౪౪ దినములు పనిలోచేయుటకు ఎవరును ఇష్టపడుటలేదు వివిధప్రాంతములలో ఇంకాపలుగురు సమ్మెలో చేరినటుల యూనియన్ రిపోర్టువలన తెలియుచున్నది. గౌరవప్రదమైనసమాధానము కుదిరినతర్వాత యూనియన్ సమ్మెను చాలించినప్పుడే పనిలో చేరవలెనని పనివాండ్రు నిశ్చయించిరి సమ్మెపనివాండ్రకు నష్టపరిహార కార్యనిర్వహణము జరుగుచున్నది

జనవరి ౨౬వ తేదినాడు ఖరగ్పూరులో సమ్మె పనివాండ్రసభ పూర్తియైనతర్వాత బి. యన్ ఆర్ భారతకార్మిక సంఘకేంద్రశాఖ ఆర్గనైజింగు సెక్రటరీయగు ఎ ఖాదర్ గారొక విన్నపములో సమాధానమున కొసంగిన అవకాశమును పోగొట్టుకొనకుండ పనివాండ్రందరు సమ్మెను చాలించి జనవరి ౨౭వ తేదినాటికి పనిలో చేరవలెనని కోరిరి. యూనియన్ అధ్యక్షుడు, రైల్వే ఏజంటు గావించిన ప్రకటనలను బట్టిచూడగా సమ్మెలో చేరినవారిపై చర్యగైకొనువిషయమైన షరతునతొలగించిన పక్షమున సమాధానమునకు ఒప్పుకొనుచున్నటుల కన్పించుచున్నది తక్కినషరతుల కన్నిటికి యూనియను ఒప్పుకొన్నప్పుడు ఈ షరతువిషయమై అంతగాపట్టుదలవహింప వలసినఅవసరము లేదనియే ఖాదరుగారు అభిప్రాయమును వెల్లడించిరి. తగినంతకారణములేనిదే సమ్మెపనివాండ్రపై తాముచర్యగైకొనమని ఏజంటుస్పష్టపరచిరి అందుచే ఈఒక్కషరతువలన కలుగుభీతిగూడ తొలగినదని ఖాదరుగారు భావించిరి

యూనియన్ కార్యనిర్వాహకులు రైల్వేఉద్యోగులుకారు అందుచేసమ్మెవలన పనివాండ్రు పడుకష్టములు వీరికి తెలియవని ఖాదరుగారు భావించిరి యూనియను పై ఎక్కువగా ఆధారపడియుండిన పక్షమున కార్మికులకు ఇబ్బంది కలుగునని యే వీరు అభిప్రాయపడిరి

ప్రభుత్వోద్యోగులు ఎన్నికలలో పనిచేయరాదు

అసెంబ్లీఎన్నికలలో ఏఅభ్యర్థితరఫునగాని ప్రచారము చేయవద్దని హెచ్చరిక గావించుచు,తమఉద్యోగులకు కరాచీరేవు ట్రస్టుఅధికారులు ఆజ్ఞనుపంపిరి

ఇప్పుడుధరలు విపరీతముగ హెచ్చునా?

గొప్పబ్యాంకరుయొక్క అభిప్రాయము

లండన, జనవరి ౨౬

వెస్టుమినిస్టరుబ్యాంకు చేర్మనుఅగు ఛామర్సు బెకెట్టుగారు, ఆబ్యాంకుయొక్క వార్షికసమావేశములో ఇట్లుపన్యసించిరి —

“కృత్రిమముగాప్రత్తి ధరలు హెచ్చించుటవల్ల వస్తువులధరలు హెచ్చలేదు అంతవాముదింపులకంటె కొన్నివస్తువులధరలు ఎక్కువగాపెరిగినమాటనిజమే కాని, ఇంతకంటెను ఇంకను ఎక్కువగా పెరుగునను టకు ఆధారములేవు సరకుసత్తి తగ్గినప్పుడే ధరలుసామాన్యముగాపెరుగుచుండును. వెనుకటి కాలములో అరిదిగానే గిరాకి ఏర్పడుచుండెను. అట్టిగిరాకియిప్పుడు లేదు. ఇప్పుడు గిరాకికి తగినసప్లయిప్రతిదానికి కలదు కనుక, యిప్పుడు నిలువబడియున్న ధరలెట్లు చాలా సక్రమమైనవి ఇదివరలో బేరములేక సరకుఅపారముగా నిలువయుండినందున ధరలుమందగించెను ఇదివరలో అపారముగా సరుకువిల్వచేసినవారు తాము యిష్టమువచ్చినట్లుగా ధరలను తర్వాత హెచ్చింపవచ్చునని తలంచిరి అట్టి వ్యాపారతంత్రమువల్ల చాలా ప్రమాదనష్టములు గలవు. వ్యాపారములో ధరలుహెచ్చకుండ చేయుటకు యిప్పుడు అవలంబింపదగిన తంత్రమొక్కటే గలదు బ్యాంకులు వ్యాపారస్థులకు పైకమునుసమృద్ధిగా సరఫరా చేయవలెను ఆయుడల వర్తకులు హెచ్చు వెలపెట్టి సరకులను బేరము చేయజాలరు కాని ఈరీతిగా దేశములో చెలామణి తగ్గించుట ద్వారా ధరలనుతగ్గింపజూచుట చాలాశోచనీయమని నాయభిప్రాయము తక్కువవడ్డీలకు ద్రవ్యము సమృద్ధిగాలభించుటకు ప్రస్తుతమెట్టి ఆటంకములును లేవు వీలైనంతవరకు, అవసరమైనంతవరకు తమ నాణెముల సమృద్ధిగా చెలామణిచేయుటకును ప్రజలకు ఋణపత్రములను జారీచేసి ద్రవ్యమును సమకూర్చుటకును ప్రభుత్వము వారికి పరిపతిపూర్తిగా కలదు

చక్కెర విషయమై అంతర్జాతీయ సంధి

నానాజాతిసమితివారి యాజమాన్యమున అంతర్జాతీయ సభయొకటి రాబోవుఏప్రిలులో లండనునందు జరుగును చక్కెరయొక్క ఉత్పత్తినిగూర్చియు, వివిధదేశాలలో దానిక్రయవిక్రయ సౌకర్యములనుగూర్చియు ఒడంబడికను అన్నిరాజ్యాలవారును కలిసి వ్రాసికొను విషయమై యీసభలో ఆలోచింతురు

బెంగాలులో

కలకత్తా జనవరి ౨౭ –

నగౌరియందలి కాంగ్రెసుఅభ్యర్థికి మిద్నపూరు సెంట్రలు గ్రామ నియోజకవర్గమునందు ఇండియాలో ఎన్నడరికిరానన్ని అధికసంఖ్యవోట్లువచ్చిగెల్చిరి

తిప్పెరాయందు ఉత్తర తూర్పు జనరలు నియోజకవర్గమున ను కాంగ్రెసుఅభ్యర్థి ధీరేను దత్తుగారుగెల్చిరి

జనూరు, రాజషాహి జనరలు నియోజకవర్గములనుండి యిద్దరుకాంగ్రెసు అభ్యర్థులు విజయమొందిరి బెంగాలు అసెంబ్లీలో మొత్తం ౨౫౦ సభ్యులలో యిప్పటికి [illegible] ఎన్నికల ఫలితములు తెలిసెను అందు [illegible] కాంగ్రెసు సభ్యులుగెలిచిరి

[illegible] సామాన్య నియోజకవర్గ [illegible] నుండి కాంగ్రెసు అభ్యర్థియే గెలిచెను ఉత్తరబెంగాలు సామాన్య నియోజకవర్గమునుండి కాంగ్రెసుఅభ్యర్థియేగెలిచెను, ప్రెసిడెన్సి డివిజను మహమ్మదీయ జనరల్ [illegible] నుండి కాంగ్రెసు అభ్యర్థి గెలిచెను

పార్టీల బలములు

[illegible]

కాంగ్రెసు	[illegible]
స్వతంత్రకాంగ్రెసుపక్షము	[illegible]
,, అభ్యర్థి	[illegible]
హిందూజాతీయవాదులు	[illegible]
ప్రజాపక్షము	[illegible]
ముస్లిములీగు	[illegible]
స్వతంత్రమహమ్మదీయ	[illegible]
హిందూసభ	[illegible]
యూరోపియను	[illegible]
ఆంగ్లోఇండియను	

బీహారు ఫలితములు

పాట్నా, జనవరి ౨౭

బీహారు లెజిస్లేటివు కౌన్సిలు సభ ఎన్నికల ప్రథమఫలితము నేడు ప్రకటింపబడెను. [illegible] గేశ్వరప్రసాదు సింగుగారు [కాంగ్రెసు] ఓడిరి. మాంగీరుసంతాలు పర్గణాలనుండి కౌన్సిలు సభకు నిలిచిన రాధా కృష్ణప్రసాదు సింగుగారు (కాంగ్రెసు) ఓడిరి

ముజఫర్పూరు సామాన్య నియోజకవర్గమునుండి మహేశ్వర పి. డి నారాయణసింగు ఎన్నుకొనబడెను గయాప్రసాదసింగు (కాంగ్రెసు) అందరికంటె తక్కువవోట్లతో ఓడెను. బీహారు కౌన్సిలు ఎన్నికలలో ౨౫వ తేదివరకు పూర్తియైన ఉస్థానములలో కాంగ్రెసువారికి కొకటియైనను రాలేదు.

అస్సాములో

షిల్లాంగు స్త్రీల నియోజకవర్గమునుండి గెలిచినవారు కాంగ్రెసువారుకారు. హైలాకండి సామాన్యనియోజక వర్గమునుండి అస్సాం శాసనసభ ఉపాధ్యక్షుడగు హీరేంద్రకుమార చక్రవర్తి గెలిచెను-ఇదేయుసల్మానుల నియోజకవర్గమునుండి ముస్లింలీగుఅభ్యర్థి గెలిచెను-

---

ఒరిస్సాలో

డా ఆతకంబిహారిఆచార్యగారు కాంగ్రెసు ౧౨౦౦ వోట్లతో విజయమొందిరి. ప్రత్యర్థి ఓడిపోయెను

మరిఏడుగురు కాంగ్రెసువారు విజయమొందిరి. అనగా యిప్పటికే కాంగ్రెసు వారికి ౮ స్థానములు లభించినవి ప్రభుత్వమువారు నియమించుసభ్యులు తప్పకతో కలిపిసభమొత్తం సంఖ్య ౬౦ మాత్రమే అయినందున కాంగ్రెసు పార్టీకి యితరులసహాయముతో పనిలేని అధిక సంఖ్యాబలము చేకూరినది.

వివరములు పూర్తిగారాలేదు-గాని కాంగ్రెసువారు రెండువోట్లచే వోడిరి మధురాపూరు రాజాగారిప్రత్యర్థియగు గోవింద చంద్రమిశ్రగారు [కాంగ్రెసు]ను, జాదుమని మంగరాజుగారునోడిరి కాని మంగరాజుగారు కేర్దా నియోజకవర్గమునుండి ఎన్నుకొనబడిరి.

తూర్పుకటకపు సదర్ సామాన్యనియోజకవర్గమునుండి కాంగ్రెసు సోషలిస్టు ప్రత్యర్థిపక్షీయునోడించి గెలిచెను –

ఒరిస్సాఅసెంబ్లీలో పార్టీలస్థితి ఇట్లున్నది. కాంగ్రెసు ౧౦, యునైటెడుపార్టీ, నేషనల్ పార్టీలు, ఇండిపెండెంటుపార్టీ, నామినేటు చేయఁడినవారలగుత ఇక తేలవలసిన ఎన్నిక యుముకాని స్థానములు--

---

ఎన్నికలలో కాంగ్రెసుకు విజయములు

ఇప్పటికి ఒరిస్సా [illegible] ఎన్నికలలో ఫలితములు తెలిసినంతవరకు అందరును కాంగ్రెసు అభ్యర్థులే విజయమొందిరి కాంగ్రెసు అభ్యర్థులు [illegible] గార్లు ఓడిపోయిరి.

[illegible]

ఫ్రాన్సును బ్రిటిషువారి అప్పు

అంకేరా; జనవరి ౨౮—

ఫ్రాన్సుప్రభుత్వమువారికి అప్పుఇచ్చువిషయమై బ్రిటిషు ఫ్రాన్సుప్రతినిధులు చర్చలుసలుపుచున్నారని రూఢిగ తెలియుచున్నది. బ్రిటిషు బ్యాంకులద్వార ఫ్రాన్సుప్రభుత్వమువారికి అప్పు ఇచ్చుటంకము నిశ్చయింపబడినదిగాని అప్పుకాలపరిమితి అప్పుమొత్తముఇంకను నిర్ణయింపబడలేదు. కాలపరిమితి ౯ లేక ౧౨ నెలలునిర్ణయింపబడునని తెలియుచున్నది. దాదాపు ౫౦౦ లక్షల పౌనులుబుణమును ఫ్రాన్సువారుకోరుచున్నారు. బ్రిటిషుబ్యాంకులు ఈమొత్తమును ఫ్రాన్సు ఇవ్వజాలవనిహాలాండు స్విట్జరులాండు ప్రభుత్వములు కొరతమొత్తమును అప్పుగ ఇచ్చెదరని తెలియుచున్నది.

వాషింగుటను, జనవరి ౨౮:—

డాలరు నాణ్యమునందుండవలసి బంగారపు ప్రమాణమును నిర్ణయించి అంతర్జాతీయ మారకపురేట్లు మార్పువల్ల డాలరు విలువలోమార్పు కలుగకుండుటకై పైటిలెశేషనఫండును ఉపయోగించుఅధికారపు కాలపరిమితిని ౧౯౩౭ సంవత్సరము జూన్ నెలాఖరువరకు హెచ్చించుచట్టమును రూజ్ వెల్టుగారు ఆమోదించిరి

అహమదాబాదు మిల్లుతగాదాలో సమాధానము కుదురకుండుట

అహమదాబాదు, జనవరి ౨౩:—

వేతనములతగ్గింపువిషయమై కార్మికసంఘమువారితో తమకు సమాధానము కుదురదని మిల్లుయజమానుల సంఘమువారు నేటిసాయంకాలము సమావేశమున ప్రకటించిరి. మిల్లుయజమానులసంఘము, కార్మికసంఘమువారి సమాధానము పరిష్కారము చేయుమని విన్నవించుచు మధ్యవర్తియగు సర్ మదగోయకాకర్ గారికి తంతివార్త పంపిరి.

సామ్రాజ్య వ్యవసాయ పరిశోధనమండలి బియ్యము ఉపసంఘసమావేశము

క్రొత్తఢిల్లీ, జనవరి ౨౩ —

వరిపొలములలోనుండు దోమలను నాశనము చేయుటకు అనుకూలించు పువ్వును బియ్యపుఉపసంఘమువారు నిర్ధారణచేసిరి. భారతదేశమున వరిపంట అభివృద్ధికి అనుకూలించు సాధనములనుగూర్చి వీరుచర్చించిరి ఎకరమునకు ఏ మాత్రము పండునది తెలియనిది అభివృద్ధినిగమనించుటకు వీలుండదు అందులకు అనుకూలించు లెక్కలు కొన్ని రాష్ట్రములలో తయారుచేయుటలేదు. ఈలెక్కలను తయారుచేయుటకు అనుకూలించు విధానమునుగూర్చి ఉపసంఘమువారు చర్చించిరి. కేంద్ర, రాష్ట్రపరిశోధన సంస్థలన్నియు సహకారము సలుపవలెనని వీరు అభిప్రాయపడిరి.

పరిశోధనఫలితముగా పురుగులవలన నష్టము కలుగని "సతి" అనుక్రొత్తరకపు పైరులనుకనిపెట్టిరి. ఈరకము బియ్యమును యూరపుదేశములకు ఎగుమతిచేయవలెనని వీరిసంకల్పము

శ్రీయుతసుభాషుబోసుగారు తల్లినిచూచుటకు అధికారులఅనుమతి

కలకత్తా, జనవరి ౨౧ —

శ్రీయుత సుభాసు చంద్రబోసుగారు ప్రస్తుతము మెడికల్ కాలేజి ఆసుపత్రిలోనున్నారు. వారుమరల ౨ గంటలసేపు వారము [illegible] తల్లినిచూచుటకు శ్రీయుత బోసుగారికి అధికారులు అనుమతియొసంగిరి. శ్రీ [illegible] [illegible] ఆస్పత్రిలో [illegible]

అన్నిదేశములకు ముడిపదార్థముల సప్లై హెచ్చింపుమార్గములు

జాతిసమితి సంఘమువారియాలోచన

జెనీవ, జనవరి ౨౯

అన్నిదేశములకును ముడిపదార్థములసప్లై విరివిగ జరుగుటకుగాను తగుసూచనలు గావింపవలయునని సమితిసంఘమువారు పోలాండురాయబారవర్గమువారిని కోరియుండిరి. పోలాండు రాయబారవర్గమువారీవిషయమై ఆలోచనసలిపి, సమగ్రముగువిధమున ఈసమస్యను పరిష్కరించుటకై ఒకవిచారణసంఘమును నియమింపవలయునని సమితిసంఘమువారికి సిఫార్సుపంపతీర్మానము గావించుకొనిరి.

ఈవిచారణసంఘమున జపాను, రష్యా, స్విట్జరులాండు, జెకోస్లావేకియ, బెల్జియం, బ్రేజిలు, ఫ్రాన్సు, మెక్సికో, హాలండు, పోలాండు, పోర్చుగలు, స్వీడనుదేశముల ప్రతినిధులు, నుండవలయునని పోలాండు రాయబారవర్గమువారు సూచించియున్నారు. కాలనీలు పూండేటి రాజ్యములుగల దేశములు, ముడిపదార్థముల ఉత్పత్తివిషయమై ఎట్టికొరతలేని దేశములు, ముడిపదార్థముల ఉత్పత్తిసప్లై విషయమై కొరతగలదేశములుఅని మూడువిధములుగ అన్నిదేశములను విభజించి ఈమూడుతరగతులకు చేరిన దేశముల ప్రతినిధులతో ఇట్టివిచారణసంఘమును నియమింపవలయునని వీరుసూచించిరి

నవ్యసాహిత్య పరిషత్తు

గుంటూరు, జనవరి ౨౮ —

నవ్యసాహిత్య పరిషత్తువారి వివకవార్షికోత్సవము గుంటూరు పురమందిరములో మ. రా. శ్రీ రావుసాహెబు మహోపాధ్యాయ గిడుగు రామమూర్తి పంతులు గారు అధ్యక్షులుగ ౨౩ తేదీన ఉదయము ప్రారంభమయినది అసభకు పరిషత్తుసభ్యులు వివిధగ్రామములనుండి దయచేసినారు గ్రామములోను, మండలములోను గలప్రముఖులుపలువురుసభనుఅలంకరించినారు

సభ ఉదయము ౮ గంటలకు శారదానికేతనము విద్యార్థినుల మంగళగీతములతో ప్రారంభమయినది. తర్వాత శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణపంతులుగారు తమ ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసమును చేసినారు

"మానవస్వభావము అవసరమైన మార్పులను కాలానుగుణ్యముగా చేసుకొనుచున్నది. ఇట్టి నవ్యమార్గమునకు మూలపురుషుడగు గిడుగు రామమూర్తిపంతులుగారు ఈసభకుఅధ్యక్షతవహించుట గొప్పఅదృష్టము వారివలెసంపూర్ణముగ ఆంధ్రభాష తెలిసినవారు ఇంకొకరులేరు,"అని ఇట్లువారు రామమూర్తిపంతులువారి ప్రాశస్త్యమునుగూర్చి ఉగ్గడిస్తూ శ్రీకాత్తా రామమోహనశాస్త్రిగారు చిత్రించిన రామమూర్తిపంతులుగారి చిత్రపటమునుబహూకరించిరి

పిమ్మట రామమూర్తిపంతులుగారు తమఅధ్యక్షోపన్యాసమును గావించిరి.

కాంగ్రెసువారి ఎన్నికలప్రచారమునకు బొబ్బిలి సంస్థానోద్యోగీయుల ఆటంకములు

ఉద్యోగీయులకు బ్రిటిషుపోలీసు అధికార్ల మందలింపు

పార్వతీపురం, జనవరి ౨౩ —

శ్రీమతి కమలాదేవిగారును, కొంతమంది న్యాయవాదులును నిన్నమధ్యాహ్నము బొబ్బిలి వెళ్లిఅచటనుండి ఎస్టేటుగ్రామమగు కోమటిపల్లి వెళ్లిరి బొబ్బిలిలో మహాసభజరిగెను బొబ్బిలినుండి కోమటిపల్లిపోవుచుండగా ఖిల్లేదారుడును, ఇతరసంస్థాన నౌకర్లును కారులోను, బస్సులోను వెంటవచ్చిరి సభజరుగుచుండగా యిరుకైనచోట కర్రముగా సంస్థానమువారి బస్సులునిలిపి కాంగ్రెసువారు ముందుకుపోకుండచేసిరి. ఎంతప్రార్థించినను వారు త్రోవవిడువరయిరి కనుక వేరుమార్గమున కాంగ్రెసువారు తమబస్సును సభాస్థలమునకు గొంపోవలసివచ్చెను సభశాంతముగా జరిగెను కాంగ్రెసుపార్టీవారు తమబస్సునెక్కి కలవరాయికి ప్రయాణమైరి సంస్థానమువారి ఉద్యోగీయులు ముందుగానే తమబస్సుమీద కలవరాయి అగ్రహారము వెళ్లిరి ౩౦౦ మంది ప్రజలుకాంగ్రెసుబస్సు వెంటనుండి సభకతిసికొని వెళ్లిరి కాంగ్రెసుసభజరుగకుండ చేయుటకు సంస్థానవాకర్లు కేకలు, గల్లంతుచేయ మొదలిడిరి రెండుగంటలవరకు వారిట్లుచేసిరి ఇరుపక్షములవారిని వినుటకుసభ్యులు సంసిద్ధముగానుండిరి, కాని సంస్థానోద్యోగీయులు గల్లంతుచేయుచునే యుండిరి ఒకయువకునికి దెబ్బలుగూడ తగిలెను సభ్యులు శాంతముగానుండిరి గిరిగారికి వోటుచేయవలసినదని శ్రీమతి కమలాదేవిగారు ఉపోద్ఘాతించిరి. సభలో గందరగోళముచేయ ప్రయత్నించుచున్న సంగతెలిసి తాలూకామేజస్ట్రేటుగారు, సబ్ఇనస్పెక్టరుగారు రెండుకార్లలో కలవరాయి అగ్రహారమువచ్చి సంగతికనుకొని, గల్లంతుచేయవలదని ఎస్టేటునౌకర్లను మందలించిరి సంస్థానజనులు, కార్లు బొబ్బిలివెళ్లిపోయెను

(ఆంధ్ర)

మధ్యతరగతివారల నిరుద్యోగ నిర్మూలనము

కలకత్తా విశ్వవిద్యాలయమువారి ప్రణాళిక

కలకత్తా, జనవరి ౨౩ —

మధ్యతరగతి కుటుంబములకుచెందిన నిరుద్యోగులను తొలగించుటకుగాను కలకత్తా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్యామప్రసాద ముఖర్జీగారొక విధానమును తయారుచేసిరి నేటిమధ్యాహ్నము సెనేటుప్రత్యేక సమావేశమున ఆవిధానము ఆమోదించబడెను

ఈవిధానములో కలకత్తా విశ్వవిద్యాలయము కలకత్తానగరమునందున్న వాణిజ్యపరిశ్రమలసంస్థల సహకారమును ఆపేక్షించును అందులకు ఒకఉపసంఘమును నియమించెదరు వీరు అర్హతగల విద్యార్థులను కొందరికి వ్యాపారపరిశ్రమసంస్థలలో పనినేర్చుకొనుటకు అవకాశమొసంగవలెనని ఆసంస్థలకు శఫార్సుచేయుచుందురు మరియు విద్యార్థులకు అవసరము గుసలహాలొసంగుచుందురు

బ్రిటను అమెరికాదేశములకు వర్తకపుటొడంబడిక

వాషింగుటను, జనవరి ౨౯—

వాణిజ్యబోర్డు అధ్యక్షులగు, బ్రిటనుమంత్రివర్గపుసభ్యులుమగు రన్సిమనుగారు అమెరికా సంయుక్తరాష్ట్రములందు పర్యటనచేయుచున్నారు వీరు అమెరికాఅధ్యక్షులగు రూజ్ వెల్టుగారితో సంభాషణలు జరిపి, ఇంగ్లండు అమెరికాదేశముల వ్యాపారము పరస్పరము వృద్ధియగుటకుగాను ఒకఒడంబడికను గావించుకొనువిషయమై చర్చలుసలిపిరి ఒడంబడికయొక్క ముఖ్యాంశములనుగురించి ఏకాభిప్రాయమును పడిరివదనియు, రెండుదేశముల ప్రతినిధులు త్వరలోనే సమావేశమై ఇతరవివరములను నిర్ణయించెదరనియు రన్సిమన్ గారు పత్రికాప్రతినిధులకు తెలిపిరి

ఐర్లాండు క్రొత్తరాజ్యాంగము

—

డీవెలరాగారి విధానమును అంగీకరించు విషయమై బ్రిటీషువారి ఆలోచన

—

లండను జనవరి ౨౫

ఐర్లాండు సామ్రాజ్యమునకు సంబంధించినంతవరకు ఐరిష్ ఫ్రీస్టేట్ ప్రజాస్వామికరాజ్యమనియు విదేశ వ్యవహారములకు సంబంధించిన విషయములలో మాత్రమే బ్రిటిషు సామ్రాజ్యాంతర్భాగమనియు ఇటీవల డీవెలరా శాసనము గావించెనుగదా దానిని మీరు అంగీకరింతురా? అని సర్ రోనాల్డురాస్ నేడు బ్రిటిషు కామన్సు సభలో ప్రశ్నింపగా ఈ సమస్యను బ్రిటిషు ప్రభుత్వము వారు ఇంకను పరిశీలించుచున్నారనియు, పరిశీలన పూర్తియైనపిదంగాని తాము ఎట్టి ప్రకటనమును గావింపమనియు బాల్డ్విన్ బదులు చెప్పెను,

సర్ రోనాల్డురాస్ అడిగిన ఇంకొక ప్రశ్నకు జవాబు చెప్పుచు, ఇటీవల తమయిద్దరికిని మధ్య జరిగిన సంభాషణలో డీవేలిరా ఐర్లాండును [ఇప్పటివలె అల్‌స్టర్ ప్రాంతమును వేరుగానుంచక] ఒక్క సంయుక్తరాజ్యముగా చేయవలయు అవసరమును గురించి నొక్కి చెప్పెననియు, అట్లుగావించుటకు తగినమార్గములను సూచింపలేదనియు మాల్కామ్ మెక్డొనాల్డు నుడివెను

ఎడ్వర్డు రాజుగారు రాజ్యమును వదలుకొనినప్పుడు ఐర్లండు పార్లమెంటువారు ఆమోదించిన చట్టమువల్ల ఏర్పడిన నూతన పరిస్థితులను గురించి నిపుణులు ఆలోచనసలుపుచున్నారు వీరు ఆవిషయమై ఒక నివేదికను తయారుచేసిన పిమ్మట మంత్రివర్గమువారి నివేదికపై చర్చసలిపి ఈవిషయమును ౧౯౩౭ సంవత్సరమున జరుగు సామ్రాజ్య మహాసభయందు చర్చకు తెచ్చెదరని తెలియుచున్నది ఐర్లండు ఫ్రీస్టేటుకును, ఇతర డొమినియనుల కుండవలసిన పరస్పర సంబంధములను గురించి సామ్రాజ్య మహాసభయందు చర్చ జరుగునని తెలియుచున్నది.

—

అబిసీనియా చక్రవర్తిగారి వంశస్థాపనచరిత్ర

—

షెబారాణియగు మకేడా సాలమను అనునతనిని మొదటకలిసికొనినప్పుడు, అతనివయస్సు ౨౨ యేండ్లు ఆమె లజ్జాభయములతో స్ఫటికశిలాతలముగల అతని యిల్లు ప్రవేశించి అతనివద్దకు పోవుచుండె, ఆమెపాదకాలు ఏదో వైచిత్ర్యమహిమచే దంతవర్ణముగలదిగ మారెను ఆసందర్భమున జరిగినవిందులో బంగారు కవచములను ధరించిన షెబారాష్ట్రపు యువకులు ౫౦౦ మందియు, ౫౦౦ మంది బాలికలును రాజువద్దకు భారతదేశపు దంతపు పెట్టెలలో అనేకసుగంధద్రవ్యములను తెచ్చిరి.

షెబారాణి జెరూశలమందు సాలమనును చూచిన తర్వాత ఆమెకతనివలన పుట్టినసంతానము మెనిలిక్ అనియు, ఆమెనిలికుకు అబిసీనియా చక్రవర్తియగు హెయిలీ సెలాసీయొక్క పూర్వీకుడగు రెండవ మెనిలిక్‌నకు మూలమనియు అబిసీనియులు నమ్ముచుందురు.

షెబారాణీ సాలమన్ యొక్క తెలివితేటలను పరీక్షించుటకై రెండుప్రశ్నల నడిగెనట-వ్రేళ్లకును కొమ్మలకును మధ్యకోయబడిన ఒకవిల్లో కొయ్యను సారవలిచివేయబడినదానిని తెచ్చియిచ్చి, ఆకొయ్య ఏవైపు నేలనుండిపుట్టినదిఆని అడిగెను, అతనిఆస్థాన పండితులందరును కొయ్యను త్రిప్పించి మళ్లించి పరీక్షించి దీర్ఘముగ నాలోచించుచుండ, ఆచక్రవర్తి ఆకొయ్యను ఒకఇత్తడినీటితొట్టిలో వేసెను- అది తేలువపుడు తేలికయగు కొన కొంచెముపైకి లేచియుండ దానితో జవాబు స్పష్టమాయెను

తర్వాత ఆరాణిదూరమునుండి రెండుపూలమాలలనుచూపెను-అందొకటి జమైనపూలతో చేయబడినది- రెండవది ఇతర సామానుతో పూలమాలవలె చేయబడినది-అవూలదగ్గరకి పోకుండా, వాటిని చేతితో తాకకుండా ఏదినిజమైనపూలమాలయో చెప్పవలసినదని ఆరాణి అడిగెను-సాలమన్ ఆమెను కిటికీవద్దకు పొమ్మనెను-వెంటనే ఒకతేనెటీగవచ్చి జపూవుపై వ్రాలగా జవాబు తేలెను-

ఈరెండుజవాబులకును రాణి ఆశ్చర్యపడెను-ఆమెకు అతనిపై ప్రేమయు గౌరవమును ఉండినను ఆమె అతనినివరించలేదు- కాని ఇరువురును ప్రక్క-ప్రక్క గదులలో పరుండుటకు అంగీకరించిరి-కాని అతడు ఆమె గదిలోకి రాకూడదను షరతుకోరబడెను-“నీవునీయిష్టము పుట్టి నాగదిలోకి రానున్నచో, నేనుకూడరాను” అని అతడనెను-

షెబారాణి అంగీకరించెను-కాని ఒకరాత్రివేళ దప్పికైతం గదిలో కూజాపగిలి నీరులేనందున ఆమె చక్రవర్తిగదిలో నిరుదొరకునేమో యనిపోయెను-అయననిద్రపోవుచున్నాడుకదాయనునమ్మకముతో కూజావద్దకుపోగా “ఆమె గదిలో కూజాలేదు-గనుక తనవద్దకు ఆమె రాకతప్పదనిముందుగనే ఎఱిగియుండిన” ఆచక్రవర్తి ఆమె చేతినిపట్టుకొనెను-కాని ఆమెకన్నిక చక్రవర్తి పట్టును సడలించెను-ఇట్లు ఆమె గెలిచిన తర్వాత, ఆమె చక్రవర్తిని సంతృప్తిపరచి అబిసీనియా చక్రవర్తి వంశస్థాపన చేసెనని అబిసీనియులనమ్మిక.

—

నెహ్రూగారి మాటకు తప్పర్థము

—

ఉపన్యాసకునిమీద మహమ్మదీయుల సభలో ఆక్షేపణ

—

బొంబాయి, జనవరి ౨౩

నిన్నసాయంత్రము ముస్లిమ్‌లీగు యాజమాన్యమున జరిగిన మహమ్మదీయ ఎన్నికల సభలో గందరగోళము జరిగెను. స్థానిక స్వపరిపాలనాశాఖమంత్రియగు సర్ డిలావేమురు సభలో నుపన్యసించిరి. దేశములో కాంగ్రెసు ప్రభుత్వమునను రెండు పార్టీలుమాత్రమే కలవని పండిత జవహర్లాల్ నెహ్రూగారు గావించిన ప్రకటనమును పురస్కరించుకొని పండితుడు హిందువులు, ప్రభుత్వమువారను రెండుపార్టీలుమాత్రమే కలవని చెప్పినట్లు సర్ డిలావీగారు పొరపాటునవనిరి. ఈపొరపాటును సరుకొనుటకు అవకాశమివ్వక సభ్యులు అనేకప్రశ్నలువేయ మొదలిడిరి. కొంతసేపు అల్లరిజరిగెను. తరువాత అల్లరిచల్లారగా ఉపన్యాసములు జరిగెను.

—

నేటి అసెంబ్లీ సమావేశము

—

ఢిల్లీ, జనవరి ౨౫

అసెంబ్లీ బడ్జెటు సమావేశము నేడు సర్ అబ్దుల్ రహీంగారి అధ్యక్షతను సమావేశమయ్యెను సభలో నేడున్నంతతక్కువమంది యిదివరకెన్నడు లేరు. కాంగ్రెసు, జాతీయపక్ష సభ్యులు పూర్తిగ స్వతంత్రపార్టీవారు కొందరును రాలేదు, ఇది కాంగ్రెసువారు ఈనాడు హాజరు కాకూడదను నిశ్చయము ప్రకారము జరిగినది

—

వజ్రములపై దిగుమతిసుంకముల తగ్గింపు వర్తక సంఘమువారి సూచన

—

వజ్రములు ఇంకను దొంగతనముగ వచ్చుచున్నవనియు న్యాయముగవ్యవహరించెడి వర్తకులకు నష్టముగ దొంగవ్యాపారమును చేయువారు వజ్రములను తక్కువధరలకువిక్రయించుచున్నారని తెలిపి వజ్రములదిగుమతిసుంకములను నూటికి ౧౦నుండి ౫కు తగ్గించవలెనని బొంబాయి కలకత్తావజ్రముల వర్తకసంఘమువారు కస్టమ్సు కలెక్టరును ఇండియాప్రభుత్వ ఆర్థికశాఖవారి నికోరిరి.

—

ఆరోగ్యము వైద్యము

త్రిదోషముల పరస్పర సంబంధము

డా॥ వి. బి. ఏ. ఆచార్యగారు
ఏ. ఐ. ఏ. వి.

[హైదరాబాదు ఆయుర్వేద వైద్య సంఘోపాధ్యక్షులు]

ఇంతవరకు త్రిదోషముల యొక్క స్వరూప లక్షణములను భేదములను వాటి ప్రత్యేక కర్మలను వివరింపబడినవి. ఆ విషయములను బట్టి కొందరకు నేక సందేహములు కలుగవచ్చును. ప్రతి దోషమునకు భిన్న భిన్న లక్షణములు కలిగియున్న అట్టి మూడు దోషములును శరీరమున నెట్లున్నవి అని సందేహము కలుగవచ్చును. అదియును గాక పరస్పరము ఒకదోషాధిక్యముచే నితరదోషములు వృద్ధిజెందును. అట్టిసమయమున పరస్పరము ఒకదోషముయొక్క శక్తివలన రెండవదోషము బాధింపబడదా? అట్టిసమయముననే దోషముయొక్క కర్మలు జరుగుటకు సావకాశము లేదుకదా? అని సందేహము లుకలుగును.

ప్రపంచమున మనభావముల భేదాభిప్రాయము కలుగగనే పోట్లాడుకొనునట్లుగాక శరీరమున త్రిదోషములు అభివృద్ధికరము లగుచున్నవి. ఎట్లన —విరుద్ధప్రకృతులుగల మూడున్ను కలిసియున్నందువనే సాధారణముగా శరీరము న అర్పణేయును. వెంటనే మరణముకలుగవచ్చును. అట్టికఫమువున్నందువనే వాతముయొక్క రౌక్ష్యము వృద్ధికానీయక స్నిగ్ధతచేర్పును. అట్లేపిత్తము టియేయైనచో శరీరమున కలిపియుక్లించి ఇంటనే శరీరము కాల్చిబూడిద చేయును. అట్టిదానివృద్ధి కానీయక కఫమువలన చలువశైత్యము కలుగును. ఇట్లే శ్లేష్మకూడ ప్రత్యేకముయొక్క టిగ యుండెడిచో శరీరము నసంభింపజేసి ఏవ్యాపారమునుజరుగనీయక మృత్యుముఖమునకు త్రోయును. కొట్టి ఇవి మూటిలో ఏఒక్కటి లేకపోయిన ఆత్మప్రవృత్తికిని ఇంద్రియవ్యాపారములకును భంగముకల్గి మరణముకలుగును. కనుక శరీరమునకు మూడుదోషములును బాలప్రధానములు. కావుననే ప్రపంచమున భగవంతుని సృష్టియే విరుద్ధవ్యాపారములతో సృష్టింపబడినది. లేనిచో దుష్టశిక్షణము శిష్టరక్షణచేయుండదు. ప్రపంచమేయుండదు. పరస్పరము ఒకదానిచేనొకటి శాంతింపజేయుచు దీనివలన శరీరమునకు నష్టము లేకుండ కాపాడుటకు విరుద్ధప్రవృత్తి తరము లేయవసరము. కనుక త్రిదోషములు శరీరమభివృద్ధి జెందుటకు సహాయభూతములే. ఇవియేకదప్పుడు దేనికిని ఏదియులాంగక శరీరధ్వంసమును చేయును. కొట్టియే మొదటచెప్పినట్లు త్రిదోషములును శరీరమును పాడుచేయుటకుగాని బాగుపరచుటకుగాని సమర్థములు.

సంగ్రహ చికిత్సలు

[illegible]

ఇవ్వ మూ స్వేదములు చికిత్స అనగా తైలము. శరీరము పరపతపరిపుంచవలెను. స్వేదము [illegible]

[illegible]

హృద్రోగముల సంఖ్య హెచ్చుట

(డాక్టరు పింగిలి లింబ్యాద్రిరెడ్డి గారు)

నేటికాలమున హృద్రోగసంఖ్య వ్యాధులలో తరుచు హెచ్చుచుండుటకు ఈక్రిందిఅంశలో నేదేనియొక కారణమై యుండును.

౧—తేనీరు మొదలగు లాహిరివస్తువులు ౨—మద్యపానము సారాయి మొదలగు వస్తువులు ౩—పొగాకు నస్యము జర్దా మొదలగునవి ౪—మాంసభక్షణము ౫—మలబద్ధకము పళ్ళులోని యుండుట.

ఈకారణములవలన రక్తములో విషవస్తువులు విషక్రిములు లిప్తమగుటకు వీలుచిక్కును. ఇక్కారణంబున రక్తప్రసారమునకు మూలావయము హృదయమే కావున ఈయొప్పుడి హృద్రోగములు ప్రారంభించును.

ఇందు ఎప్పుడైతే మిక్కుటముగా మాంసభక్షణ చేయుచుందురో రక్తవేగముహెచ్చి సంకోచవికాసక్రమత తప్పి వేగ మతిక్రమించునో రక్తప్రవేడిమిహెంపొందును. ఏతత్సమయమున కారణాంతరములచే హృదయ కవాటములకు చర్మితాకుడు కలిగినయెడల రక్తము గడ్డకట్టును—అంతట హృద్రోగసంబంధమైన అనేకరోగములుత్పన్నమగును. కావున మాంసభక్షకులు ముఖ్యముగా ఏదేని కారణమున హృత్స్థానమున నొప్పితోచినవెంటనే మాంసభక్షణ పూర్తిగా నిషేధమొనర్చి సోడా పొటాష్ సంబంధమగు క్షారలవణచికిత్స జేసికొనవలెను. అనుభవముగల డాక్టరుతో చికిత్సనందుచు హృదయమునకు తత్సంబంధ నాళములకు బలము కలుగజేయు టానిక్‌ల సేవించవలెను. ముఖ్యముగ మాంసమును వదలవలెను.

మన మాతృభాషా జ్ఞానము
లేని భారతీయుని
ఏమనవలెను?
అతనిని భారతీయుడని
చెప్పుదగ నా?

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

Vol. 11. | Monday 1—2—1937 | No. 73

పోస్టల్ శాఖవారి తీవ్రవిధానము

వార్తాపత్రికలకే తగ్గింపురేట్లు

మదరాసు జనవరి ౨౫ —

"మద్రాసు పోస్టలుశాఖవారు ఇప్పుడు అన్ని పత్రికలకు తగ్గింపురేట్లు ఇచ్చియున్నారు— వానికి కొన్ని నిబంధనలు చేసియున్నారు— అవి యిదివరకే వారిపోస్టలు గైడులో వున్నవి—" అని జనవాణి వ్రాయుచున్నది—

ఇప్పుడు తిరిగివానిలోని షరతులన్నియు తీవ్రముగా అమలుజరిపెదమని, పత్రికలన్నిటికి పత్రికలు జారీచేసిరి—

ప్రస్తుతము మనదేశములో ఒక్కొక్క ప్రత్యేకవిషయమునకు ప్రత్యేకపత్రికలున్నవి— కథలపత్రికలు, సినిమాపత్రికలు, సైన్సుపత్రికలు, సారస్వతపత్రికలు అనేకములున్నవి— అవియన్నియు తపాలరేట్ల తగ్గింపుసౌకర్యములు పొందుచున్నవి—

ఇప్పుడు క్రొత్తగా జారిచేసిన ఉత్తరువు ప్రకారము ప్రత్యేకవిషయములనే ప్రకటించుపత్రికలకు ఈతగ్గింపుచార్జీలు తపాలశాఖవారు యియ్యరు—

పత్రికలు, దినపత్రికలు, వారపత్రికలు కాని, మాసపత్రికలు కాని ఏపత్రికలైనను అచ్చుపడుచుండు వ్యాసములలో సగమునకుపైగా రాజకీయములు, సామాన్యవార్తలు, వివిధవిషయముల కు సంబంధించిన వ్యాసములను, వార్తలను ప్రకటించినయెడలనే పోస్టలుశాఖవారు తమతగ్గింపురేట్లను ఇచ్చెదరని తెల్పుచున్నారు

ఆఫ్రికాలో నల్లవారితో యూరపియుల వివాహ నిషేధము

క్రొత్తశాసనము

కేప్‌టౌన్ జనవరి ౨౯

"అంతర్వివాహముల బిల్లు" నిన్న రెండవతూరి ఉపపాదింపబడినది ఈబిల్లు యూరోపియనులకు నల్లజాతివారితో జరుగుచున్న అంతర్వివాహములను నిషేధించును

జనవరి ౨౦ తేదీన బిల్లును మూల చర్చింతురు

బాలుని అద్భుతశక్తి

[illegible]

బ్రిటిషు యుద్ధమంత్రిపై అసంతృప్తి

ఎడ్వర్డు చక్రవర్తి పక్షము వహించినాడని ఆక్షేపణలు

[రాయిటర్]

ఎడ్వర్డుచక్రవర్తి వివాహ సమస్యాపరిష్కారమైనతర్వాత డఫ్‌కూపర్‌ను యుద్ధమంత్రిపదవి నుండి తొలగించవలసినదిగా పెద్దఆందోళన బయలుదేరినదని ఒక లండనుపత్రిక విలేఖరి వ్రాయుచున్నాడు డఫ్‌కూపర్ యుద్ధమంత్రి కార్యాలయవ్యవహారములను సరిగా నిర్వహించుచుండుటలేదట ఆయన పదవిలో నున్నంతవరకు హెచ్చుమంది సైన్యములో చేరరట పైగా, మొన్న జరిగిన విషయములో ఆయన ఎడ్వర్డు చక్రవర్తి పక్షమువహించుటయనుచితమట డఫ్‌కూపర్‌పై కొందరికి అసంతృప్తి హెచ్చుగ నున్నను అతడు కొంత పలుకుబడి గలవాడగుటచేత పదవినుండి తప్పించరని నమ్మకము

కాంగ్రెసునిషేధము

మైసూరుజిల్లా మేజిస్ట్రేటుగారి ఉత్తరువు

మైసూరు, జనవరి ౨౭ —

మైసూరు పోలీసు నిబంధనల ప్రకారము, మైసూరు నగరమునగాని, మైసూరునగరమునకు చుట్టు ౫ మైళ్ళలోపునగాని కాంగ్రెసుజెండాను ౧౯౩౭ జనవరి ౨౭ తేదినుండి ఒకసంవత్సరమువరకును స్థాపించగూడదని మైసూరుజిల్లా న్యాయాధికారిగారు ఉత్తరువిచ్చిరి—

మైసూరు కాంగ్రెసుకమిటీ అధ్యక్షులకును మరికొందరు కాంగ్రెసువాదులకును పోలీసువారు నిషేధపుటుత్తరువులను జారీచేసిరి—

సంయుక్తరాష్ట్రములో విమానసంచారము

విమానము రెక్కలకైకి జనులు త్రోసికొనివచ్చుట

చేరిశ్ జనవరి ౨౮

దాదాపు గంటకు మూడుమైళ్ళవేగ్గున ప్రయాణముచేసి బిజ్నూరునుండి బదేమకు పంపిన జనవర్గాలు నెర్రాలాగారు మధ్యాహ్నము ౩-౩౫ గంటలకు చేరను విమానమునడుపు ర్నగారు దైవవశమున పెద్దప్రమాదము తప్పించిరి కాంగ్రెసు మహాసభాధ్యక్షుడు విమానమునుండి దిగగానే అయనదర్శనార్థము ప్రజలు విమానము మీదికిసెట్టుకొనిరి. విమానముయొక్క రెక్కలు కొంచెముగా చెడిపోయెను శాంతిసైనికుల తీవ్రయత్నములు నిరర్థకమయ్యెను నెర్రాలాపండితునికి కోపమువచ్చి ప్రజలను స్వయముగా వెనుకకుత్రోసెను తరువాత ప్రజలు సరిగా ప్రవర్తించిరి

ప్రపంచశాంతికి అమెరికా సూచించుమార్గము

వాషింగ్టన్ జనవరి ౨౫ —

"వాణిజ్యాభివృద్ధికొరకును, ప్రపంచశాంతి కొరకు వివిధదేశాలమధ్య పరస్పరవాణిజ్యపు టొడంబడికలను కుదుర్చుకొనవలసియున్నది. అందునిమిత్తమై ప్రెసిడెంటుయొక్క అధికారమును హెచ్చించవలసియున్నది. వర్తకులజాతీయత సామ్రాజ్యవిస్తరణ కాంక్ష, యీరెండు ఎల్లప్పుడును యుద్ధములకు కారణభూతములగుచున్నవి కొట్టి ప్రపంచశాంతికి పునాదిగనుండగల ఉదార వాణిజ్యపద్ధతులను అమెరికా కనుగొనవలసియున్నది" అని ప్రజాప్రతినిధుల సభయొక్క అసిస్టెంటు సెక్రటరీ యఫ్ బి సయిరీ గారు చెప్పిరి—

ఇండియాకొరకు ఇంగ్లండులో ఋణము ఇండియామంత్రి చేయుటకధికారము

న్యూఢిల్లీ, జనవరి ౨౯—

ప్రాచ్యకొరకు ఋణాసనము (బిల్లు) ఆర్థికసభ్యుని విజ్ఞప్తులను ఒకక్రొత్త శాసనము పార్లమెంటులో ప్రవేశపెట్టిరి

ఇండియామంత్రికి ఏప్రిల్ మొదటితేదీనుండి ఫెడరేషను వచ్చువరకును ఇండియాతరపున స్టెర్లింగులో ఋణములు చేయుటకు అధికారమును కలిగించుటయే దీనిఉద్దేశ్యము— ౩ మిలియనుల పౌండులవరకు ఋణము చేయవచ్చును.

ఏప్రిల్ మొదటితేదీని నూతనరాజ్యాంగము అమలులోనికివచ్చును. ఈలోపున కొన్ని ఋణములనుండి అర్థములు కొన్ని తెలుపబడును

అందులో మొదటిది బర్మావిడిపోయిన తర్వాత ఋణములివ్వబడ్డని పంపకపు విషయము.

రెండవది ఇండియాతరఫున ఋణము చేయుటకు ఇదివరకు పార్లమెంటు అధికారమిచ్చినదేగాని ఇండియా స్టెర్లింగు ఋణములను చేయరాదని. ఫెడరలుకోర్టు ఫెడరలు రైల్వేబోర్డు ఫెడరలుపబ్లిక్ సర్వీస్ కమీషను, కేసులు నియమించుట మొదలగునవన్నియు కొన్నిటినుండియే అర్థులమూలమున వచ్చును

ఈనాముల శాసనము సార్వభౌమునికిఅపీలు

మదరాసు, జనవరి ౨౯—

మదరాసు శాసనసభవారును, గవర్నరుగారును ఆమోదించగా, ౧౯౩౩ అక్టోబరులో గవర్నరుజనరలుగారి ఆమోదమును బడసినఈనాముల బిల్లును అమలులో పెట్టవలదని చక్రవర్తికి అప్పీలుచేయుటకు నిశ్చయించితిమని మదరాసురాష్ట్రములోని ఈనాందార్లు "ఇండియా మంత్రి"కి తెలియబరచిరి—

క్షౌరమువల్ల ఆరుసంవత్సరముల శిక్ష

జోస్ సెంగాలను స్పెయినుదేశీయుడు పారిసులోనున్న ఒక స్పెయినుదేశీయుల ఇంటికి పోయి, తానుపోల్చిరుగామన్న వారలపుత్రుని స్నేహితుడనని చెప్పి వారలెంతకాలమునుండియో కష్టపడి సంపాదించిన ౫౦౦౦ ఫ్రాంకులను, [illegible]

(ప్రతులన్నియు ఖర్చగువరకు ఆలసించి "హిందువుల పండుగలు" అను గ్రంథము దొరకలేదని నిరాశ చెందుచున్నారు)

అట్లాగే

ఆలసించి నిరాశ చెందకుడు!

నిజాంరాష్ట్రపరిపాలనము

ఇకకొలది ప్రతులుమాత్రమే యున్నవి

౧౦౦ పుటలు — ధర ౭ అణాలె

కొంతకాలములో ప్రతులన్నియు ఖర్చైన మరల విచారించిన ఫలమేమి?

రెండుప్రతులకన్న ఎక్కువతెప్పించువారికి వి పి గా పంపబడును ఒక్క ప్రతికోరువారు టప్పాటిక్కెట్లు పంపవలెను దొరకుచోటు "మేనేజరు గోలకొండపత్రిక"

రాబోవు గ్రంథము

జాగీర్ల పరిపాలన

ఇందు పాయగాలు, సంస్థానములు, జాగీర్లు, వీని వివరములు వారి అధికారములు అన్నియు విపులముగా యుండును.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K. Balakrishna Reddy.